News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :171 | ఖమ్మం | గురువారం, ఆగస్టు 8, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# రూ.400 కోట్ల పెట్టుబడులు



- జీనోమ్ వ్యాలీలోని వివింట్ ఫార్మా కేంద్రం విస్తరణ
- 1,000 మందికి ఉద్యోగావకాశాలు
- సీఎం రేవంత్‌రెడ్డితో చర్చల అనంతరం సంస్థ ప్రతినిధుల ప్రకటన
- ఫార్మా గ్లాస్ ట్యూబ్ తయారీ కేంద్రం నెలకొల్పనున్న 'కార్నింగ్ ఇన్‌కార్పొరేటెడ్'

సీకే న్యూస్ హైదరాబాద్ : తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పలు ప్రముఖ సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి. పెట్టుబడుల సమీకరణ లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం వివిధ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు జరుపుతోంది. ప్రపంచవ్యాప్తంగా పేరొందిన 'వివింట్' ఫార్మా కంపెనీ హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక ఇంజెక్టబుల్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఇందుకు రూ.400 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు

వివరాలు 2లో..

# చేనేత కార్మికులకు ఆరోగ్య బీమా



స్థానిక సంస్థల్లో బీసీలకు 34% రిజర్వేషన్లను పునరుద్ధరిస్తాం. చట్టసభల్లో వెనుకబడిన వర్గాలకు 33% రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేస్తాం. పార్లమెంటులో ఇది చట్టంగా రూపుదాల్చేవరకు పోరాటం చేస్తాం. -చంద్రబాబు

- గృహనిర్మాణ పథకం కింద అదనంగా రూ.50,000
- జీఎస్టీని తొలగించేందుకు ప్రయత్నం
- సాధ్యపడకపోతే కార్మికులు కట్టే మొత్తాన్ని రీయింబర్స్ చేస్తాం
- జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలపై సీఎం చంద్రబాబు వరాల జల్లు
- నెలలో ఒక్కరోజైనా చేనేత వస్త్రాలు ధరించాలని ప్రజలకు పిలుపు

సీకే న్యూస్ హైదరాబాద్ : చేనేత కార్మికుల ఆరోగ్య భద్రత కోసం బీమా పథకాన్ని వెంటనే అమల్లోకి తెస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. దీనికి రూ.10 కోట్లను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. చేనేతకు భారంగా మారిన జీఎస్టీని ఎత్తివేసేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. సాధ్యపడకపోతే కార్మికులు కట్టే జీఎస్టీ మొత్తాన్ని వారికి తిరిగి చెల్లిస్తామన్నారు. ఇందుకు రూ.67 కోట్లు అవుతుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారన్నారు. త్రిఫ్ట్ ఫండ్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వమిచ్చే వాటాను 8% నుంచి 16%కు పెంచుతామని, ఇందుకు రూ.10 కోట్లు అందిస్తామని తెలిపారు. కార్మికుల ఆదాయాన్ని పెంచేలా సమగ్ర పాలసీని తీసుకొస్తామన్నారు. విజయవాడలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవంలో చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. చేనేతలపై వరాల జల్లు కురిపించారు. 'ఇళ్లలో మగ్గం పెట్టుకునే అవకాశం ఉన్నవారికి అక్కడే పెట్టిస్తాం. స్థలం అందుబాటులో లేకపోతే ఎక్కడికక్కడ 5 ఎకరాలు

వివరాలు 2లో..

# భద్రాచలం జలదిగ్బంధం

## తెల్లవారుజాము నుంచి ఉదయం వరకు జోరువాన
## రామాలయం పరిసరాల్లో స్తంభించిన రాకపోకలు



భద్రాచలం పట్టణం జలదిగ్బంధమైంది. బుధవారం తెల్లవారుజాము నుంచి ఉదయం వరకు 6.8 సెం.మీ. వర్షం కురవడంతో డ్రైన్లు పొంగి పొర్లాయి. సీతారామచంద్రస్వామి ఆలయ పడమర మెట్ల మార్గం గుండా భక్తులు వెళ్లలేకపోయారు. ఆ వైపు నడుంలోతు నీళ్లు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అన్నదాన సత్రానికి ఇరువైపులా నీరు చుట్టుముట్టి లోనికి చేరింది. విస్తా కాంప్లెక్స్ వద్ద పెద్ద మడుగు ఏర్పడటంతో ఆవైపు భక్తులకు ప్రవేశం లేకుండా పోయింది. కొత్తకాలనీ వైపునా ఇదే పరిస్థితి ఏర్పడింది. వరద నీరు ఇళ్లలోకి చేరి స్థానికులు ఆందోళనకు గురయ్యారు. ఆలస్యంగా మేలుకున్న అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. విస్తా కాంప్లెక్స్, కొత్త కాలనీల వద్ద కరకట్ట స్లూయిస్‌లను తెరిచి

వివరాలు 2లో..

# ఆర్టీసీలో సెమీ డీలక్స్

## కనీస టికెట్ ధర రూ.30

## త్వరలో రోడ్డెక్కనున్న బస్సులు




సీకే న్యూస్ హైదరాబాద్ :ఆర్టీసీలో కొత్త రకం సెమీ డీలక్స్ బస్సులను త్వరలో ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ బస్సుల్లో ఎక్కే ప్రయాణికులంతా టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్‌లలో మాదిరి మహిళలకు ఉచిత ప్రయాణం ఉండదు. ఈ బస్సు ఎక్కితే కనీస ఛార్జీ రూ.30. టోల్ ఫీజు, ప్యాసింజర్ సెస్, సేఫ్టీ సెస్ వంటివి అదనం. ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులకు మధ్యరకంగా ఈ కొత్త సర్వీసును ప్రవేశపెడుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. సీట్లు, ఇతర సౌకర్యాలు ఎలా

వివరాలు 2లో..

## ఎన్ని దరఖాస్తులు దాఖలైనా సరే..

# జగన్‌పై విచారణ ఆపొద్దు



- అక్రమాస్తుల కేసుల్లో సుప్రీంకోర్టు ఆదేశం
- సీబీఐ అఫిడవిట్ చూస్తే బాధ కలిగిందన్న జస్టిస్ సంజీవ్ ఖన్నా

జగన్ అక్రమాస్తుల కేసులో వివిధ వ్యక్తులు దాఖలు చేస్తున్న దరఖాస్తులతో సంబంధం లేకుండా విచారణ కొనసాగించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆదేశించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అక్రమాస్తుల కేసు విచారణలో జాప్యం జరుగుతున్నందున వాటి విచారణను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ వైకాపా

వివరాలు 2లో..

# కంటెయినర్లలో గంజాయి తరలింపు



## ఎంతో కాలంగా సాగుతున్న దందా
## టీన్యాబ్ పోలీసుల విచారణలో వెల్లడి
## రంగంలోకి కేంద్ర దర్యాప్తు సంస్థలు

సీకే న్యూస్ హైదరాబాద్ : గంజాయి రవాణాదారులు రూటు మార్చుతున్నారా? కార్లు, ట్రక్కులయితే పోలీసులు పట్టుకుంటున్నారని ఏకంగా కంటెయినర్లనే వినియోగిస్తున్నారా? దాదాపు రూ.3 కోట్ల విలువైన 800 కిలోల గంజాయిని ఇటీవల టీన్యాబ్ పోలీసులు పట్టుకున్న నేపథ్యంలో ఆయా ప్రశ్నలకు ఔననే సమాధానమొస్తోంది. ఈ క్రమంలో జరిగిన దర్యాప్తులో చాలాకాలంగా ఈ దందా కొనసాగుతున్నట్టు తెలుసుకుని పోలీసు ఉన్నతాధికారులు విస్తుపోయారు. ఈ వ్యవహారంపై ఇప్పుడు కేంద్ర దర్యాప్తు సంస్థలు దృష్టిసారించాయి.

వివరాలు 2లో..

# ధరణిని బంగాళాఖాతంలో వేస్తాం డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క




సీకే న్యూస్ హైదరాబాద్ : ప్రజల ఆశీర్వాదంతోనే ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పాటు చేశామన్నారు డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క. సీఎం రేవంత్ రెడ్డితో పాటు పీపుల్స్ మార్చ్ పాదయాత్రను చేశాం.. ప్రజలు ఆశీర్వదించారు కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. పాదయాత్రలో ప్రజల గోడును విన్నాకే వారి ఆకాంక్షల కోసమే పనిచేస్తున్నామ న్నారు. ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్న ప్రజలకిచ్చిన మాటలను నిలబెట్టుకున్నామన్నారు. ఆడ బిడ్డలకిచ్చిన మాటకోసం ప్రభుత్వం ఏర్పాడి మొదటి రోజునే ఫ్రీ బస్ స్కీం ను ప్రారంభించామన్నారు డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాల నియామక

వివరాలు 2లో..

# మూడు నెలల్లో 'రీసర్వే' సమస్యల పరిష్కారం




- 15 రోజులకోసారి కలెక్టరేట్లలో మంత్రుల అర్జీల స్వీకరణ
- రెండేళ్లు కరవు వచ్చినా తట్టుకునేలా నదుల అనుసంధానం
- క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

వివరాలు 2లో..

సీకే న్యూస్ హైదరాబాద్ : గత ప్రభుత్వ హయాంలో అస్తవ్యస్తంగా చేసిన భూముల రీసర్వే వల్ల తలెత్తిన సమస్యలు, వివాదాల్ని గ్రామసభలు నిర్వహించి మూడు నెలల్లోగా పరిష్కరించాలని రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయించింది. భూముల రీ సర్వేకు ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాల్ని అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి

## పర్యావరణ మార్పులపై ప్రజలకు

# అవగాహన కల్పించాలి



గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రజల్లో వాతావరణ మార్పులపై అవగాహన కల్పించాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. వాతావరణ మార్పులపై డాక్యుమెంటరీలు రూపొందించడం, పోటీలు నిర్వహించడం లాంటి వినూత్న కమ్యూనికేషన్ వ్యూహాలను అమలు చేయాలని ఆదేశించారు. పర్యావరణ మార్పులపై రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళిక-2030 తుది ముసాయిదాపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. ప్రజలకు రియల్ టైం సమాచారాన్ని అందించేందుకు డ్యాష్ బోర్డు, మొబైల్ యాప్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు.

# రూ.400 కోట్ల పెట్టుబడులు

- మొదటి పేజి తరువాయి

ముందుకొచ్చింది. దీంతో దాదాపు 1,000 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఈ సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. అనంతరం పెట్టుబడులకు సంబంధించి సంస్థ ప్రతినిధులు కీలక ప్రకటన చేశారు. ఇప్పటికే జీనోమ్ వ్యాలీలో వివింట్ కంపెనీకి సంబంధించిన 'పరిశోధన, అభివృద్ధి కేంద్రం' ఉంది. సుమారు రూ.70 కోట్లతో నెలకొల్పిన ఈ కేంద్రంలో సదుపాయాలు కల్పించడంతోపాటు అంతర్జాతీయ మార్కెట్‌లో విస్తరించేందుకు సంస్థ ప్రణాళికలు రూపొందించింది. అందులో భాగంగా హైదరాబాద్‌లో తన మొదటి తయారీ కర్మాగారాన్ని స్థాపించనుంది. పరిశోధన, ఆవిష్కరణ కేంద్రంతో పాటు తయారీ యూనిట్, మౌలిక సదుపాయాల కల్పనకు జీనోమ్ వ్యాలీలో 5.5 ఎకరాలు కొనుగోలు చేసింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "జీనోమ్ వ్యాలీలో పెట్టుబడులకు వివింట్ ఫార్మా సంస్థ ముందుకు రావటం హర్షణీయం. లైఫ్‌సైన్సెస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. అవసరమైన రాయితీలు, మౌలిక సదుపాయాలు కల్పిస్తుంది" అని అన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. "మా ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలతో కొత్త సంస్థలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. వివింట్ ఫార్మా కొత్త తయారీ కేంద్రం ఏర్పాటు.. తెలంగాణలో లైఫ్‌సైన్సెస్ రంగం వృద్ధికి దోహదపడుతుంది" అని అన్నారు. ఈ సంస్థ ప్రధానంగా ఆంకాలజీ, క్రిటికల్ కేర్ విభాగాల్లో అత్యంత నాణ్యమైన ఇంజెక్టబుల్స్, ఔషధాలను ఉత్పత్తి చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా అధునాతన తయారీ సామర్థ్యాలతో ఫార్మాసూటికల్ ఉత్పత్తులను అందిస్తుంది.

**తెలంగాణలో ఫార్మా గ్లాస్ ట్యూబ్‌ల తయారీ కేంద్రం**

ప్రపంచంలో పేరొందిన 'కార్నింగ్ ఇన్‌కార్పొరేటెడ్' సంస్థ తెలంగాణలో కొత్త ఆవిష్కరణల అభివృద్ధికి ముందుకొచ్చింది. నైపుణ్యాలతో పాటు పరిశ్రమల్లో సాంకేతిక ఆవిష్కరణలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. అమెరికా పర్యటనలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు.. 'ఎమర్జింగ్ ఇన్నోవేషన్' గ్రూప్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రొనాల్డ్ వర్‌క్లీరన్ ఆధ్వర్యంలోని కార్నింగ్ ప్రతినిధుల బృందంతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అవగాహన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్, కెమికల్ ఇంజనీరింగ్ విభాగాల్లో తెలంగాణ ప్రభుత్వానికి కార్నింగ్ సంస్థ సహకారం అందిస్తుంది. ఫార్మాసూటికల్, కెమికల్ రంగాల్లో అత్యాధునిక పరిశోధన, అభివృద్ధి కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం పంచుకుంటుంది. తెలంగాణలో ఫార్మాసూటికల్ గ్లాస్ ట్యూబ్ తయారీ కేంద్రం నెలకొల్పటంపై కార్నింగ్ కంపెనీ ప్రతినిధులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో చర్చలు జరిపారు. 2025 నుంచి కార్నింగ్ కంపెనీ వాణిజ్య ఉత్పత్తి ప్రారంభిస్తామని ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్ యూనివర్సిటీ సహకారంతో డాక్టర్ రెడ్డీస్ లిమిటెడ్, లారస్ ఫార్మా లిమిటెడ్ నిర్వహిస్తున్న ఫ్లో కెమిస్ట్రీ టెక్నాలజీ(ఎఫ్‌సీటీ) హబ్‌లోనూ కార్నింగ్ సంస్థ భాగస్వామ్యం పంచుకుంటుంది. ఫార్మాసూటికల్, కెమికల్ పరిశ్రమల్లో ఆవిష్కరణలతో పాటు.. ఫ్లో కెమిస్ట్రీ టెక్నాలజీలో తగిన సహకారం అందిస్తుంది. కొత్తగా అందుబాటులోకి తెస్తున్న అడ్వాన్స్‌డ్ ఫ్లో రియాక్టర్స్ సాంకేతిక పరిజ్ఞానాన్ని కంపెనీ ప్రతినిధులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. ఈ అత్యాధునిక గ్లాస్ ట్యూబ్ తయారీ కేంద్రం ఫార్మా రంగం అభివృద్ధికి దోహదపడుతుంది. ఔషధాల ప్యాకేజింగ్ పరిశ్రమలో ఈ గ్లాస్ ట్యూబ్‌లను ఉపయోగిస్తారు. వీటి తయారీకి వినూత్నమైన వెలాసిటీ గ్లాస్–కోటింగ్ టెక్నాలజీని కంపెనీ వినియోగిస్తోంది.

తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికల్లో భాగస్వామ్యం పంచుకునేందుకు ప్రపంచ బ్యాంకు సంసిద్ధత వ్యక్తం చేసింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగాతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వివిధ అంశాలపై దాదాపు గంటసేపు చర్చలు జరిపారు. రాష్ట్రంలో చేపట్టే వివిధ ప్రాజెక్టులకు కలిసికట్టుగా రోడ్ మ్యాప్ రూపొందించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. ప్రధానంగా నైపుణ్యాభివృద్ధి, రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు, నెట్ జీరో సిటీ, ఆరోగ్య సంరక్షణ, డయాగ్నస్టిక్స్, హెల్త్ ప్రొఫైల్ అంశాల్లో భాగస్వామ్యంపై సంప్రదింపులు జరిగాయి. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో ఉన్నతాధికారులు శేషాద్రి, విష్ణువర్ధన్‌రెడ్డి, అజిత్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు, పర్యావరణం, జీవనోపాధి, నైపుణ్యాల వృద్ధి, ఉద్యోగాలు, ఆర్థిక సుస్థిరతతో పాటు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "ఇటీవల మా ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలన్నీ ఎంతో ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రజలకిచ్చిన మాట ప్రకారం మేము చేపట్టబోయే ప్రాజెక్టులన్నీ యుద్ధప్రాతిపదికన అమలు చేసి తీరుతాం. అన్నింటిలోనూ అత్యంత పారదర్శకత పాటిస్తాం" అని స్పష్టం చేశారు. ప్రాంతాలవారీగా చేపట్టే ప్రాజెక్టుల సాధ్యాసాధ్యాలు, వాటి అమలును వేగవంతం చేసేందుకు వివిధ విభాగాలకు చెందిన నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయాలన్న ఆలోచనలను ప్రపంచ బ్యాంకు బృందంతో ముఖ్యమంత్రి రేవంత్ పంచుకున్నారు. తెలంగాణతో పాటు హైదరాబాద్ అభివృద్ధికి ముఖ్యమంత్రి అనుసరిస్తున్న సమతుల్య దృక్పథం సత్ఫలితాలను అందిస్తుందని ప్రపంచ బ్యాంకు బృందం ఆశాభావం వ్యక్తం చేసింది. గతంలో భారత్‌లో తమ భాగస్వామ్యంతో చేపట్టిన వివిధ ప్రాజెక్టులు సానుకూల ఫలితాలు అందించాయని గుర్తుచేసింది. నెట్ జీరో సిటీ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చూపిన చొరవపై ప్రపంచ బ్యాంకు బృందం చర్చల సందర్భంగా ఆసక్తి కనబర్చింది. ప్రజాపాలనతో పాటు రాష్ట్రంలో సమగ్ర సమతుల్య అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పరమేశ్వరన్ అయ్యర్ ప్రశంసించారు. ప్రపంచ బ్యాంకు లాంటి అంతర్జాతీయ ద్రవ్య సంస్థలతో కలిసి రాష్ట్రం పనిచేయాలని నిశ్చయించటం ఇదే మొదటిసారి. రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బుధవారం అమెరికాలోని డాలస్‌కు చేరుకున్నారు. ఇప్పటికే అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, ఉన్నతాధికారులతో కలిసి అక్కడి సంస్థలతో జరపనున్న సమావేశాల్లో ఆయన పాల్గొననున్నారు.

# చేనేత కార్మికులకు ఆరోగ్య బీమా

- మొదటి పేజి తరువాయి

తీసుకుని సామూహికంగా మగ్గాలు ఏర్పాటుచేసి పనిచేసే విధానానికి శ్రీకారం చుడతాం. ఇళ్లు కూడా లేనివారికి కట్టుకోవడానికి వీలుగా ప్రభుత్వమే గృహనిర్మాణ పథకం కింద రూ.4.30 లక్షలు ఇస్తుంది. చేనేత కార్మికులు మగ్గాలు ఏర్పాటు చేసుకునేందుకు దీనికి అదనంగా మరో రూ.50వేలు అందిస్తాం' అని ప్రకటించారు.

**చేనేత కార్మికుల ఇళ్లపై ఉచితంగా సోలార్ పలకలు**

'చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్తు ఇస్తామని ఎన్నికల్లో చెప్పాం. వారు ఒక్క రూపాయి కూడా భరించకుండా పీఎం సూర్యఘర్ పథకం కింద ఇంటిపైనే సోలార్ పలకలను పెట్టి 200 యూనిట్లు ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. రాత్రిపూట పనిచేస్తే విద్యుత్తు అందిస్తాం. పగటిపూట ఉత్పత్తి చేసే విద్యుత్తును శాఖ తీసుకుంటుంది. అలా 200 యూనిట్ల విద్యుత్తు అందించే బాధ్యత తీసుకుంటాం. పవర్ లూమ్‌లకూ వర్తింపజేస్తాం. నెలలో ఒక్కరోజైనా ప్రజలు చేనేత వస్త్రాలు ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నా. కార్మికులు ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డీసీ) ద్వారా అమ్మకాలు చేపట్టేందుకు ప్రోత్సహిస్తాం. ఇందుకు శిక్షణ అందిస్తాం' అని తెలిపారు.

**అన్న క్యాంటీన్లలో అన్నదానానికి ముందుకు రావాలి**

'100 అన్నక్యాంటీన్లను ఆగస్టు 15న ప్రారంభించబోతున్నాం. అన్నదానం చేయాలనుకునేవారికి అన్నక్యాంటీన్లు మంచి అవకాశం. పుట్టినరోజు, పెళ్లిరోజు, తదితర మంచి కార్యక్రమాలప్పుడు అన్నదానం చేయాలి. అందరూ ముందుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని కోరారు.

బీసీ ఉపప్రణాళిక

కింద రూ.1.50 లక్షల కోట్లు:'పార్టీ పెట్టినప్పటి నుంచి తెదేపాకు బీసీలు అండగా నిలిచారు. వారికిచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం. బీసీ ఉపప్రణాళిక కింద 5 ఏళ్లలో రూ.1.50 లక్షల కోట్లు ఖర్చుచేస్తాం' అని పేర్కొన్నారు.

# కంటెయినర్లలో గంజాయి తరలింపు

- మొదటి పేజి తరువాయి

ఆంధ్ర–ఒడిశా సరిహద్దుల్లో పండుతున్న సరకును పోలీసుల కంటపడకుండా హైదరాబాద్ మీదుగా మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్‌లతోపాటు విదేశాలకు తరలించేందుకు స్మగ్లర్లు వినూత్న మార్గాలను అన్వేషిస్తున్నారు. గతంలో కూరగాయలు, ఇతర నిత్యావసర సరకుల మాటున తరలించేవారు. నిఘా పెరగడంతో ట్రక్కుల కింద ప్రత్యేక అరలు ఏర్పాటుచేసుకుని కొంతకాలం రవాణాను కొనసాగించారు. తర్వాత కార్లు, ఇతర వాహనాలను వినియోగించారు. ఈ మధ్యకాలంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు గంజాయి, మాదకద్రవ్యాల రవాణాపై యుద్ధం ప్రకటించాయి. ముఖ్యంగా తెలంగాణలో ప్రత్యేకంగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేశారు. ప్రధానంగా ఉత్తరాంధ్ర నుంచి సరకులతో వస్తున్న వాహనాలపై నిఘా పెంచారు. దాంతో స్మగ్లర్లు కొత్త మార్గాలపై దృష్టిపెట్టారు.

**పరవాడ సెజ్ నుంచి వచ్చే వాహనాల్లో..**

సాధారణంగా సున్నితమైన, ఖరీదైన వస్తువుల రవాణాకు కంటెయినర్లను వాడుతుంటారు. ఎక్కువగా విదేశాలకు ఎగుమతి చేసే, విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులను వీటిలో తరలిస్తుంటారు. వైజాగ్ వరకూ ఓడల్లో వచ్చిన సరకును తెలంగాణ వైపు తరలించేందుకు ఇలాంటి వాహనాలనే ఉపయోగిస్తారు. ఆయా వాహనాలకు సీలు వేసి ఉండటంతో పోలీసులు పెద్దగా తనిఖీ చేయరు. గంజాయి స్మగ్లర్లయిన అరకు సమీపంలోని దుంబ్రిగూడకు చెందిన రాము, ఒడిశాలోని మల్కాన్‌గిరికి చెందిన సోమనాథ్ ఖారాలు దీన్ని తమకు అనుకూలంగా మలుచుకున్నారు. విశాఖలోని పరవాడ సెజ్ నుంచి ముంబయి వెళుతున్న కంటెయినర్‌లోని రసాయన డ్రమ్ముల్లో గంజాయి నింపి తరలించారు. కచ్చితమైన సమాచారంతో ఈ నెల 5న సైబరాబాద్ పోలీసులు, టీన్యాబ్ పోలీసులు సంయుక్తంగా హైదరాబాద్ సమీపంలో తనిఖీ చేసి ఆ సరకును స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో జరిపిన దర్యాప్తులో చాలా కాలంగా ఈ వ్యవహారం గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్నట్టు తెలుసుకున్నారు.

**కేంద్ర దర్యాప్తు సంస్థల ఆరా..**

వైజాగ్ సెజ్ నుంచి రవాణా అయ్యే సరకు ఎగుమతి, దిగుమతికి సంబంధించినదే అయి ఉంటుంది. ఇదంతా కస్టమ్స్, డీఆర్‌ఐ వంటి విభాగాల పరిధిలోకి వస్తుంది. సెజ్ నుంచి వచ్చే కంటెయినర్‌లో గంజాయి రవాణా జరిగిన విషయం వెలుగులోకి రాగానే ఆయా విభాగాల అధికారులు అప్రమత్తమయ్యారు. కొంతకాలంగా సెజ్ నుంచి వచ్చిన వాహనాల్లో ఎలాంటి సరకు తరలించారు, గంజాయి తరలిస్తుంటే అక్కడి నిఘా వ్యవస్థ ఎందుకు గుర్తించలేదు, సెజ్‌లోనే గంజాయి లోడ్ చేశారా? లేదా మార్గమధ్యలో నింపారా? అనే అంశాలపై దర్యాప్తు ఆరంభించారు.

# మూడు నెలల్లో 'రీసర్వే' సమస్యల పరిష్కారం

- మొదటి పేజి తరువాయి

చంద్రబాబు ఆదేశించారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, వినతుల్లో 80 శాతం భూములకు సంబంధించే ఉంటున్నాయన్నారు. మంత్రులు 15 రోజులకోసారి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతులు స్వీకరించాలని ఆయన ఆదేశించారు. 'నేను వారానికోరోజు పార్టీ కార్యాలయంలో అర్జీలు స్వీకరిస్తుంటేనే వేల సంఖ్యలో వస్తున్నాయి. రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఇక్కడికి తరలి వస్తున్నారు. వారికి ఇబ్బంది లేకుండా మంత్రులు జిల్లా కేంద్రాల్లోనే వినతులు స్వీకరించాలి. విశాఖపట్నం, తిరుపతి వంటి నగరాల్లో భూ వివాదాలపై వినతుల స్వీకరణ, పరిష్కారానికి అధికారుల బృందాల్ని పంపించాలి. అర్జీలు తీసుకోవడంతో పాటు, వాటిని నిర్దిష్ట గడువులోగా పరిష్కరించే యంత్రాంగం ఉండాలి' అని చంద్రబాబు ఆదేశించారు.

**ఎమ్మెల్యేలం అన్న అహం వద్దు**

పార్టీ ఎమ్మెల్యేలు హంగు, ఆర్భాటం లేకుండా ప్రజలతో మమేకమై పనిచేయాలని చంద్రబాబు సూచించారు. 'మేం ఎమ్మెల్యేలం అన్న అహం, దూకుడు స్వభావం వద్దు. ఎమ్మెల్యేలు ఆదర్శప్రాయంగా ఉండాలి. ఆవేశంలో తప్పులు చేయవద్దు. సంయమనం పాటించండి. చిన్న ఘటన జరిగినా మనకు ఆపాదించేందుకు ప్రతిపక్షం కాచుకుని కూర్చుంది. ఆవేశకావేశాలు, రాజకీయ కక్షసాధింపు ధోరణి వద్దు. వైకాపా హయాంలో చేసిన అరాచకాలపై కోపం, కసి ఉన్నా చట్టపరంగానే వెళదాం. తప్పు చేసినవారిని వదిలిపెట్టొద్దు. అలాగని చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు. చట్టపరంగానే శిక్షిద్దాం. అక్రమ కేసుల్లో అరెస్టై జైలుకి వెళ్లిన బాధితుల్లో నేనూ ఉన్నానని గుర్తించుకోండి' అని చంద్రబాబు పేర్కొన్నారు. పాలకుల చేసే తప్పులకు ప్రజల్లో ఎంత తీవ్రమైన స్పందన వస్తుందో చెప్పేందుకు బంగ్లాదేశ్ పరిణామాలే నిదర్శనమన్న చర్చ జరిగింది. మనది ప్రజాస్వామ్య దేశం కాబట్టి రాష్ట్రంలో గత పాలకుల అరాచకాలపై ప్రజలు ఓటు ద్వారా స్పందించారని పలువురు పేర్కొన్నారు. మన దగ్గర వచ్చింది నిశ్శబ్ద విప్లవమైతే.. బంగ్లాదేశ్‌లో జరిగింది హింసాత్మక విప్లవమని కొందరు మంత్రులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో నియంతృత్వ పోకడలకు తావు లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. హద్దులు దాటి, ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించనంత వరకు.. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసేందుకు, భావప్రకటనకు ప్రతి ఒక్కరికి అవకాశం ఉంటుందని తెలిపారు.

**అవసరం మేరకు ఉద్యోగుల బదిలీలు**

పాలనాపరమైన అవసరాల మేరకే ఉద్యోగుల బదిలీలు చేద్దామని చంద్రబాబు తెలిపారు. ప్రజలతో రోజువారీ సంబంధాలుండే ప్రభుత్వ విభాగాల ఉద్యోగుల్నే బదిలీ చేయనున్నారు. ఉపాధ్యాయులు, వైద్యులు వంటివారిని బదిలీ చేయరు.

**జగన్ బొమ్మలున్న సర్వే రాళ్లను ఏం చేద్దాం?**

గత ప్రభుత్వ హయాంలో రూ.600 కోట్ల ప్రజాధనాన్ని వృథా చేస్తూ అప్పటి ముఖ్యమంత్రి జగన్ బొమ్మలతో సిద్ధం చేసిన గ్రానైట్ సర్వే రాళ్లను ఏం చేయాలన్న చర్చ జరిగింది. ఆ రాళ్లపై జగన్ బొమ్మల్ని తొలగించాలని కొందరు అభిప్రాయపడ్డారు. వాటిని గుడులు, బడుల నిర్మాణంలో ఉపయోగించుకోవచ్చని కొందరు, పేవ్‌మెంట్‌లకు వాడొచ్చని మరికొందరు మంత్రులు సూచించారు.

**శ్రమను దోచేయని విధంగా మద్యం ధరలు**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు నాలుగు రోజులు ఆలస్యమైనా నిర్మాణాత్మకంగా ఉండాలని, లోతైన అధ్యయనం జరగాలని చంద్రబాబు సూచించారు. మెరుగైన మద్యం విధానం తెచ్చేందుకే ఏడు రాష్ట్రాల్లో అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌ల్లో మెరుగైన విధానాలు ఉన్నాయని, మనదగ్గర 2019కి ముందున్న మద్యం విధానాన్నే మరింత మెరుగుపరచి అమలు చేయాలన్న అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది. మద్యం ధరలు కూడా సామాన్యుడి శ్రమను దోపిడీ చేసేలా ఉండకూడదని, వారి శ్రమ ప్రభుత్వానికి ఆదాయమార్గం కాకూడదని మంత్రివర్గం అభిప్రాయపడింది. అక్టోబరు మొదటి వారంలో కొత్త మద్యం దుకాణాలు ప్రారంభించాలని నిర్ణయించారు.

# రిజర్వాయర్లపై కేబినెట్ సబ్ కమిటీ

రాష్ట్రంలోని రిజర్వాయర్ల నిల్వ, సామర్థ్యం, పునరుద్ధరణ తదితర అంశాలపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైంది. ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, జలవనరులు, నదుల అభివృద్ధి గంగా పునరుజ్జీవన శాఖ, జాతీయ ఫ్రేమ్?వర్క్ పై? పద్ధతులు, మార్గదర్శకాలను అధ్యయనం, సిఫార్సు చేయడానికి ఈ మంత్రి వర్గ ఉప సంఘం పని చేయనుంది. కమిటీకి చైర్మన్ గా భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యవహరించనున్నారు. సభ్యులుగా వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఉంటారు. ఈ కమిటీ కన్వీనర్, సభ్యుడిగా ఇరిగేషన్ శాఖ కార్యదర్శిని నియమించింది.

## ధరణిని బంగాళాఖాతంలో వెస్తాం డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క

- మొదటి పేజి తరువాయి

పత్రాలను అందించామన్నారు. మరో 30 వేల ఉద్యోగాల కల్పన చేస్తామన్నారు. ధరణి ను బంగాళ ఖాతంలో వేస్తామన్నారు డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క. సమస్యలను.పరిష్కరిస్తాం చెప్పాం... ఇప్పటికే సబ్ కమిటీ వేశాం..సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నామన్నారు. భూమి కోసం జరిగిన పోరాటాలు, వారికి హక్కు ప్రకారం చట్ట సభలు ద్వారా వారికి న్యాయం చేస్తాం. కుండలు చేసుకోవడానికి అడవి నుంచి మట్టి కూడా తేనివ్వలేదని,బుట్టలు అల్లుకోవడానికి వెదురుని కూడా తేనివ్వలేదని చెప్పారు.అదిలాబాద్ జిల్లా ప్రజలను గుండెల్లో పెట్టుకొని కాపాడుతాం..ఉమ్మడి జిల్లాను అభివృద్ధి చేస్తామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మొదలుపెట్టిన ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి తీరుతామన్నారు. పింప్రి గ్రామకోసం 45 కోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను నిధులు కేటాయించి సస్యశ్యామలం చేస్తామన్నారు.

## ఎన్ని దరఖాస్తులు దాఖలైనా సరే.. జగన్‌పై విచారణ ఆపొద్దు

- మొదటి పేజి తరువాయి

ఎంపీగా ఉన్నప్పుడు (ప్రస్తుత తెదేపా ఎమ్మెల్యే) రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన కేసులపై జస్టిస్ సంజయ్‌కుమార్, జస్టిస్ మహదేవన్‌లతో కలిసి బుధవారం ఆయన విచారణ చేపట్టారు. రఘురామ తరఫు న్యాయవాది వాదనలు ప్రారంభిస్తూ.. జగన్ అక్రమాస్తుల కేసుల విచారణలో ఎలాంటి పురోగతీ లేదన్నారు. సీబీఐ దాఖలు చేసిన అఫిడవిట్‌లోని 12వ పేరా చూస్తే దిగ్భ్రాంతికి గురవుతారని పేర్కొన్నారు. జస్టిస్ ఖన్నా స్పందిస్తూ తాను సీబీఐ నివేదిక చూశానని, బాధ కలిగించిందని చెప్పారు. విచారణ కోర్టులో వరుసగా దాఖలవుతున్న దరఖాస్తుల పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ దరఖాస్తులతో సంబంధం లేకుండా విచారణ మొదలుపెట్టాలని ఆదేశించారు. ఇతరత్రా విషయాల్లోకి వెళ్లకూడదని స్పష్టం చేశారు.

**విచారణ నవంబరుకు వాయిదా**

ఆ ఉత్తర్వు తప్పు, ఈ ఉత్తర్వు తప్పు అని సీఆర్‌పీసీ సెక్షన్ 305, 317, 205ల కింద ప్రతి వాదులు దరఖాస్తులు దాఖలు చేస్తున్నారంటే ఎలా? కేసుల విచారణ జరిపే విధానం ఇదేనా?

## ఆర్టీసీలో సెమీ డీలక్స్

- మొదటి పేజి తరువాయి

ఉంటాయన్నది ఈ బస్సులు రోడ్డెక్కిన తర్వాతే స్పష్టత రానుంది.

**ప్రత్యక్ష ఆదాయం పెంచుకునేందుకు...**

ఆర్టీసీలో మహాలక్ష్మి పథకం అమల్లోకి వచ్చాక ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగింది. సంస్థ మొత్తం బస్సుల్లో ఈ రెండు రకాల బస్సుల సంఖ్య దాదాపు 80 శాతం వరకు ఉంటుంది. దీంతో సంస్థకు రోజువారీ ప్రత్యక్షంగా వచ్చే టికెట్ల ఆదాయంపై భారీ ప్రతికూల ప్రభావం పడింది. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ టికెట్ల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్నప్పటికీ కొంత ఆలస్యం అవుతోంది. డబ్బులు చెల్లించి టికెట్లు తీసుకునే ప్రయాణికుల సంఖ్య గతంతో పోలిస్తే గణనీయంగా తగ్గింది. ఈ నేపథ్యంలోనే కొత్త రకం బస్సులను ప్రవేశపెట్టాలని ఆర్టీసీ నిర్ణయించింది. ఇందులో భాగంగా తొలి దశలో 50 సెమీడీలక్స్ బస్సులను ప్రారంభించనున్నట్లు సమాచారం. మరోవైపు డీలక్స్ బస్సుల్లో మహిళా ప్రయాణికుల్ని పెంచేందుకు కొన్ని డిపోల్లో 'బహుమతి' ఇచ్చే పథకాలను ఆర్టీసీ ప్రారంభించింది. మహాలక్ష్మి పథకంతో పడుతున్న ప్రతికూల ప్రభావాన్ని అధిగమించేందుకు ఎక్స్‌ప్రెస్ తరహా బస్సులనే రంగు, రూపం కొంత మార్చి సెమీడీలక్స్ పేరుతో ఆర్టీసీ ప్రవేశపెడుతుందా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**కి.మీ.కు 137 పైసలు**

కొత్తగా వచ్చిన సెమీడీలక్స్ బస్సులను ఆర్టీసీ కొద్దిరోజుల క్రితమే కరీంనగర్ సహా పలు రీజియన్లకు పంపించింది. కి.మీ.కు ఛార్జి 137 పైసలుగా పేర్కొంది. ఈ వివరాల్ని తాజాగా ఈడీలు, రీజినల్ అధికారులకు పంపించింది. ప్యాసింజర్ ఫీజు కింద రూ.5, సేఫ్టీ ఫీజు కింద రూ.1, అదనంగా రూ.6 చెల్లించాలి. ఈ తరహా రుసుములు ఇతర బస్సుల్లోనూ ఉన్నాయి. సెమీడీలక్స్ ప్రయాణమార్గంలో టోల్ గేట్లు ఉంటే ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ.13 టోల్ ఛార్జి వసూలు చేయనున్నారు.

## భద్రాచలం జలదిగ్బంధం

- మొదటి పేజి తరువాయి

మోటార్లతో నీటిని తోడి గోదావరిలోకి తరలించడంతో మధ్యాహ్నం కల్లా రామాయలం పరిసరాలతో పాటు కొత్తకాలనీలో వరద సమస్య తగ్గిపోయింది.

అన్నదాన సత్రం ప్రాంతంలో మోకాళ్ల లోతులో నిలిచిన నీరు

**హరనాథ్‌బాబా ఆలయ కల్యాణ మండపం కూల్చివేత..**

సీతారామచంద్రస్వామి ఆలయ సమీపంలో గుట్టపై ఉన్న వందేళ్ల కట్టడం కుసుమ హరనాథ్ బాబా ఆలయ కల్యాణ మండపం అడుగు భాగంలో నానిపోయి మట్టి జారింది. అసలే దెబ్బతిని ఉన్న మండపం పునాది రాళ్లు జారిపడటంతో ఏ క్షణంలోనైనా ఇది కూలుతుందన్న ఆందోళన నెలకొంది. పరిస్థితిని పరిశీలించిన ఆర్డీఓ దామోదర్‌రావు, తహసీల్దారు శ్రీనివాస్, ఈఓ సుదర్శన్‌లు కలెక్టర్ జితేశ్ వి పాటిల్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన హుటాహుటిన మండపాన్ని పరిశీలించి అన్ని జాగ్రత్తలతో తొలగించాలని ఆదేశించారు. ఐటీసీ రెస్క్యూ బృందం రంగంలోకి దిగి కల్యాణ మండపం కిందకు జారిపడకుండా సమీపంలో చెట్లకు, ఆలయ స్తంభాలకు తాళ్లు కట్టి కూల్చేశారు.

# చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మంచినీటి సౌకర్యం కల్పించాలి.

- ఏజెన్సీ మండలాల పై ప్రభుత్వానికి చిన్నచూపు తగదని:
- న్యూడెమోక్రసీ నేత ముసలి సతీష్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 07,** చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో తాగడానికి మంచినీటి సౌకర్యం లేకపోవడం తో డాక్టర్స్ సిబ్బంది మరియు ఆసుపత్రికి వచ్చిన రోగులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ అన్నారు. ఒక ప్రభుత్వ ఆసుపత్రిలో గొంతు తడిపేటందు కు నీరు లేకపోవడం అనేది ఇది చాలా దుర్మార్గమైన పరిస్థితి మండల అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ ఆసుపత్రిలో మంచినీటి సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. చర్ల మండలం లోని ఆదివాసి ప్రజలు ఇంటి దగ్గర నుంచే భోజనం తీసుకొని వస్తారు ఇక్కడ ఆసుపత్రికి వచ్చాక నీరు లేకపోవడంతో వారు వారి వెంట తెచ్చుకున్న భోజనాన్ని వెనక్కి తీసుకు వెళుతున్నారు.చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి 500 పై బడి పేషెంట్లు వస్తున్నారు తాగడానికి మంచినీరు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే మండల అధికారులు స్పందించి వాటర్ ప్యూర్ ఫైర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని అయన డిమాండ్ చేశారు. ప్రజలు హాస్పటల్ సిబ్బంది ఇబ్బంది పడుతున్న ఈ అధికారులు ఎందుకు నోరు మెదపటం లేదనీ వారి ప్రశ్నించారు.జ్వరంతో వచ్చి ఒళ్ళు తుడుచుకోవడాని కి ఇక్కడ నీటి సౌకర్యం లేదు. తక్షణమే చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజా ఉద్యమాలు కొనసాగించాల్సి వస్తుంది అని అయన అన్నారు స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటుతున్న ఎక్కడేసిన గొంగడు అక్కడే ఉన్నట్టు చర్ల మండలం లో ఉన్న సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు ఆదివాసి బడుగు బలహీన వర్గాల ప్రజలు మలేరియా, టైఫాయిడ్ డెంగ్యూ ఒళ్ళు నొప్పులు కాళ్ల నొప్పులు కీళ్ల నొప్పులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రెక్కాడితేనే డొక్కాడే పేద ప్రజలు ఎక్కువ శాతం చర్ల మండలంలో ఉన్నారు. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి సౌకర్యాలు కల్పించాలని అలాగే మందులు,స్కానింగ్ లు, టెస్టులు అవకాశాన్ని కల్పించాలని వారు కోరారు లేనిచో దశల వారి ఆందోళనలు చేయవలసిందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గా పిలుపునిస్తున్నాం.

# పెద్దశివనూర్ గ్రామవాసి నిరుపేద కుటుంబానికి సహాయం అందజేస్తున్న బుడ్డ.బాగ్యరాజ్




**సీ కే న్యూస్ చేగుంట 08 రిపోటర్ ( కొండి శ్రీనివాస్)** చందాయిపేట తాజామాజీ సర్పంచ్ బుడ్డస్వర్ణలత-భాగ్యరాజ్ అండ దండలు
దశదినకర్మకు 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందచేసిన -స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులు మానవత్వపు చిరునామాగా నిలుస్తున్న యువనేత
చేగుంటమండల వ్యాప్తంగా అపన్నహస్తం
యువతకు ఆదర్శం-రేపటి ఆశాకిరణం
మెదక్ జిల్లా చేగుంట మండలం పెద్ద శివనూర్ గ్రామంలో మరణించిన విషయం తెలుసుకొని చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్ గారు కుటుంబాన్ని పరామర్శించి తనకు తోచిన సహాయంగా ఇటీవల మరణించిన కొయ్యల సత్యమ్మ దశదినకర్మకు చందాయిపేట గ్రామప్రజల ఆశీర్వాదంతో ఈరోజు చేగుంట మండలం పెద్ద శివనూర్ గ్రామంలో 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ బుడ్డస్వర్ణలత-మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ గారు.ఈ కార్యక్రమంలో ఆవుసులరమేష్, జోగుమల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.బీ బీ ఆర్

# ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలి.

- భారీ వర్షాలు నేపద్యంలో అన్ని జాగ్రత్తలు చేపట్టండి.
- డాక్టర్ ఎమ్మెల్యే మట్టా దంపతులు .



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**నియోజకవర్గంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపద్యంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని ఎమ్మేల్యే డాక్టరు మట్ట దంపతులు అధికారులను ఆదేశించారు.
వాతావరణ శాఖ సూచనల మేరకు అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున నియోజకవర్గంలో వాగులు, వంకలు అలాగే వరద నీరు ప్రవహించే అవకాశం ఉన్నందున ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని రెవెన్యూ, పోలీస్,విద్యుత్, వ్యవసాయ మరియు పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఏదైనా అత్యవసర సమాచారం ఉంటే సంప్రదించాలని సూచించారు.

# ఆగస్టు 09 అంతర్జాతీయ ఆదివాసి హక్కుల పోరాట దినం వర్ధిల్లాలి.




- ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ కార్యదర్శి.
- సున్నం భూలక్ష్మీ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 07,**ఆదివాసి భూములు, ఖనిజాలను దోచుకుంటున్న కార్పొరేట్ కంపెనీల దుశ్చర్యలను, ఆదివాసీల పై (ఆపరేషన్ కాగర్) పేరుతో జరుగుతున్న దాడులను నిలిపివేయాలని ప్రగతిశీల మహిళ సంఘం ( పి ఓ డబ్ల్యు ), ప్రగతిశీల యువజన సంఘం ( పి వై ఎల్ ) ఆధ్వర్యంలో భద్రాచలం ఏ పి ఓకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ళ రమేష్, పి.ఓ.డబ్ల్యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి సున్నం భూలక్ష్మి పాల్గొని మాట్లాడారు.
దేశంలో ఆదివాసీ జనాభా 12 కోట్లు. 90 శాతం మంది ఆదివాసీలు 5వ, 6వ షెడ్యూల్ ఏరియాలో నివాసం ఉంటున్నారని. 20% కు పైగా భూభాగంలో ఆదివాసీలు విస్తరించి ఉన్నారని వీరి పాదాల కింద 80% కనిజ సంపద నిక్షిప్తమై ఉందని. ప్రధానంగా కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం, మణుగూరు ఏజెన్సీ ప్రాంతాలలో జియో విద్యుత్ తో పాటు, 42 రకాల అత్యంత విలువైన ఖనిజాలు ఉన్నాయని. ఇవి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లో కోటానుకోట్ల ధరను పలుకుతున్నాయని. సంపద యావత్తును కార్పొరేట్ శక్తులు దోచుకెళ్తున్నాయని. అంతేకాకుండా కార్పొరేట్ శక్తులు, పార్లమెంటరీ హిందుత్వ నియంతృత్వ పాలకులు 1980 అటవీ సంరక్షణ చట్ట నియమాలకు సవరణలు తెచ్చారని వీటి ద్వారా పిసా చట్టాన్ని,1/70 యాక్ట్తో పాటు, 2006 అటవీ హక్కుల చట్టాన్ని నిరుపయోగంగా చేసే విధంగా సవరణలు ఉన్నాయని.ఈ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతున్న ఆదివాసులను వారికి అండగా ఉంటున్న విప్లవకారులను నిర్మూలించుటకు (ఆపరేషన్ కాగర్) పాలకులు సమయత్వం అయ్యారని. ఇదే జరిగితే ఆదివాసీల అస్తిత్వం, మనుగడ ప్రమాదంలో పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ దుర్మార్గాల కు వ్యతిరేకంగా ఆదివాసీలు ఐక్యంగా ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఏజెన్సీ నుంచి తరలించక%ఎ%పోతున్న సంపద నుంచి కనీసం 10 శాతం కూడా ఆదివాసీల మౌలిక వసతులకు కేటాయించడం లేదని, ఇందులో 70 శాతం నిధులను దళారులే కాజేస్తున్నారని. కొంతమంది ఆదివాసి నాయకులకు బిస్కెట్లు వేసి దోపిడీ సొమ్ముకు కాపలా పెట్టుకుంటున్నారని, ఈ నాయకులే వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆదివాసి చట్టాలను అడ్డం పెట్టుకొని అరాచకంగా బ్రతుకుతున్నారని, ముఖ్యంగా భద్రాచలం డివిజన్ కేంద్రంగా విద్య, వైద్యం, మెడికల్, లిక్కర్, ఫర్టిలైజర్, ఫైనాన్స్, ఇసుక దోపిడి జోరుగా సాగుతుందని. అయినా ఈ నాయకులు గొంతు విప్పి లేకపోతున్నారని. పసి వయసులో విద్యా కుసుమాలు హాస్టల్స్ లో అన్యాయానికి, చివరకు హత్యలకు గురవుతున్నారని.ఈ సామాజిక సమస్యలను డబ్బులతో పరిష్కరిస్తున్నారని వారు మండిపడ్డారు.
భద్రాచలం సీతారాములోరి ఆధ్యాత్మిక క్షేత్రం. నాల్గు రాష్ట్రాల ఆదివాసి జనులకు కేంద్ర పట్టణంగా ఉందని, ఎటపాక మండలాన్ని తెలంగాణలో వీలీనం చేయాలని, భద్రాచలం మూడు పంచాయతీలుగా విడదీయకుండ, ఎటపాక మండలాన్ని కలుపుకొని భద్రాచలంను మున్సిపాలిటీగా అభివృద్ధి చేయాలని వారు అధికారులను ఆదేశించారు. భద్రాచలం కరకట్ట భద్రాచలానికి పూర్తి రక్షణ కాదని ఇది కేవలం కొంతమందికి డబ్బుల కట్టగా మారిందని పోలవరం బ్యాక్ వాటర్ పోటును ఈ కరకట్ట తట్టుకోలేదని ఈ సమస్యకు అధికారులు పరిష్కారం చూపాలని, అంతే కాకుండా ఆదివాసి, దళిత, ఇతర పేద మహిళలు రెండున్నర సంవత్సరాలుగా కృష్ణ సాగర్ శివారులో చింతల లక్ష్మీ నగర్ అనే గ్రామాన్ని నిర్మించుకున్నారని. గృహ వసతి పై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హామీలు ఇస్తున్నప్పటికీ,అవి అమలు కావడం లేదని, గోదావరి ముంపు బాధితులకు, ఇల్లు లేని నిరుపేదలకు గృహ వసతి కల్పించాలని, లేదా ఇంటి స్థలం ఇచ్చి ఐదు లక్షలు ఆర్థిక సహకారం అందించాలని, సారపాక క్రాస్ రోడ్డు, మణుగూరులో టౌన్ షిప్పులను ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ కార్యమంలో పి ఓ డబ్ల్యు డివిజన్ అధ్యక్షురాలు కొడెం రాధా, సహయ కార్యదర్శి కణతల ధనలక్ష్మి, డివిజన్ నాయకులు పర్సిక వెంకటరమణ, కురసం సుజాత, సోడే అచ్చుమ్మ, ఇల్లందుల రాజేశ్వరి, కొమరం పార్వతి, పి వై ఎల్ జిల్లా నాయకులు రవి, రాజేష్, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రణయ్ కుమార తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలి

గిరిజన శక్తి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్,జాతీయ అధ్యక్షులు డా.వెంకటేష్ చౌహాన్



**సికే న్యూస్ ప్రతినిధి :** గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గిరిజన హక్కుల సాధనకై సమస్యల పరిష్కారానికై చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అందులో భాగంగా ఈరోజు పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.రాహుల్ గాంధీ గారితో మాట్లాడుతూ అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం గిరిజన లంబాడీల హక్కులను కాల రాస్తుందని తెలిపారు,5 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది, వాటిలో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీలకు మంత్రి పదవి కేటాయించాలని, దేశవ్యాప్తంగా 10 కోట్ల మంది బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ గారి జయంతి రోజున జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని బంజారాలు మాట్లాడే గోర్ బోలిని రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని, పార్లమెంట్ ఆవరణలో లఖీష బంజారా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ఢిల్లీలో బంజారాలకు బంజారా హెరిటేజ్ భవన్ నిర్మించేలా ఎన్డీయే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని లోక్ సభలో ప్రతిపక్ష నేతగా పార్లమెంట్లో మా డిమాండ్లను ప్రస్తావించాలని కోరడం జరిగింది. బంజారా లంబాడీలు కాంగ్రెస్ తోనే ఉన్నారని గుర్తు చేస్తూ భవిష్యత్తులో కాంగ్రెస్ వివిధ రాష్ట్రాలలో దేశంలో అధికారంలో రావడానికి బంజారా లంబాడీలు కృషి చేస్తారని తెలుపడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ లంబాడీలకు ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పోస్టులలో, పార్టీ పదవులలో అవకాశాలు ఇవ్వాలని కోరడం జరిగింది. దీనికి రాహుల్ గారు సానుకూలంగా స్పందించి బంజారా లంబాడీలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్,రాష్ట్ర నాయకులు నరేందర్,రాంచందర్,వినోద్, జాయింట్ సెక్రెటరీ శివ నాయక్ పాల్గొన్నారు

# ఉత్తమ జర్నలిస్టు పురస్కారాన్ని అందుకున్న బైరి విశ్వనాథం గౌడ్.....



**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 07:**"అమ్మా, నాన్న మరియు అన్నయ్య" ఆశిస్సులతో ఎస్ ఎల్ పి సంస్థ అందించే "కళాకార్ మరియు సేవా రత్న పురస్కారాన్ని"%u=9 ౧౧% (టి ఆర్ 9 టి వి )ఆలేరు ప్రతినిధి భైరి విశ్వనాథం గౌడ్ అందుకున్నారు. బుధవారం హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభలో ప్రజా యుద్ధనౌక ఏపూరి సోమన్న, ఎల్ వి సేవా వేదిక చైర్మన్ ఎల్. వి కుమార్, హైకోర్టు అడ్వకేట్ రాపోలు ప్రభాకర్,ఐ వి ఎఫ్ రాష్ట్ర అద్యక్షులు ఉప్పల్ శ్రీనివాస్, స్త్రీ , శిశు సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి గార్ల చేతులమీదుగా "ఉత్తమ జర్నలిస్ట్ పురస్కారాన్ని" అందుకున్నారు. ఈ సందర్భంగా విశ్వనాథం గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్ట్ పురస్కారం ద్వారా బాధ్యత మరింతగా పెరిగిందన్నారు. అవార్డుల పురస్కార కార్యక్రమంలో ఎస్ ఎల్ పి ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, ఎస్ జె ఆర్ ఫౌండేషన్ చైర్మన్ లు సామ శ్రీధర్ ,పంజాల వెంకట్ గౌడ్, తెలంగాణ మహిళా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగపురం పద్మ, ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య, , ఐ. వి. ఎఫ్. జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా రత్న పురస్కారాన్ని అందుకున్న కొడారి వెంకటేష్




**సి కే న్యూస్ (సంపత్ ) ఆగస్ట్ 07:**
"అమ్మా, నాన్న మరియు అన్నయ్య" ఆశిస్సులతో ఎస్ ఎల్ పి సంస్థ అందించే "కళాకార్ మరియు సేవా రత్న పురస్కారాన్ని" భువనగిరి పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అందుకున్నారు. బుధవారం హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభలో ప్రజా యుద్ధనౌక ఏపూరి సోమన్న, ఎల్ వి సేవా వేదిక చైర్మన్ ఎల్. వి కుమార్, హైకోర్టు అడ్వకేట్ రాపోలు ప్రభాకర్,ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల్ శ్రీనివాస్, స్త్రీ , శిశు సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి గార్ల చేతులమీదుగా "ఉత్తమ సామాజిక సేవా రత్న పురస్కారాన్ని" అందుకున్నారు. ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ సేవారత్న పురస్కారం ద్వారా బాధ్యత మరింతగా పెరిగిందన్నారు. అవార్డుల పురస్కార కార్యక్రమంలో ఎస్ ఎల్ పి ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, ఎస్ జె ఆర్ ఫౌండేషన్ చైర్మన్ లు సామ శ్రీధర్ ,పంజాల వెంకట్ గౌడ్, తెలంగాణ మహిళా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగపురం పద్మ, ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ షానూర్ బాబా, ఐ. వి. ఎఫ్. జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ఎంఈఓ గా వెంకటేశ్వరరావు.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** ఇప్పటివరకు వేంసూర్, పెనుబల్లి మండల విద్యాధికారిగా పనిచేస్తున్న చలంచర్ల వెంకటేశ్వరరావు కు సత్తుపల్లి మండల బాధ్యతలు కూడా అప్పగించారు. ఈ మేరకు ఆయన మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ నుంచి ఉత్తర్వులు అందుకున్నారు.
గత కొన్ని సంవత్సరాలుగా సత్తుపల్లి ఎంఈఓ గా పనిచేసిన బి .రాములు ఇటీవల రఘునాథపురం ఎంఈఓ గా బదిలీ అయ్యారు. వేంసూర్ మండలం చౌడవరం హెడ్మాస్టర్ గా పనిచేస్తున్న వెంకటేశ్వరరావు
ఇకనుండి ఎంఈఓ గా సత్తుపల్లి , పెనుబల్లి, వేంసూర్ మండలాల బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది.

# మునిసిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు .

శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే సండ్ర.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**సత్తుపల్లి పట్టణంలోని సండ్ర వెంకటవీరయ్య క్యాంపు కార్యాలయం యందు పట్టణ యువత, బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్ జన్మదిన వేడుకలో సండ్ర వెంకట వీరయ్య పాల్గొని చైర్మన్ మహేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినరు, వీరు తో పాటు మహేష్ అభిమానులు సత్తుపల్లి పట్టణ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినరు.

# రాష్ట్ర ఉపముఖ్య మంత్రి భట్టితో కూనంనేని భేటీ.

### కేటీపీఎస్, నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై ఛర్చించిన ఎమ్మెల్యే.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 07,**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు భేటీ అయ్యారం, ప్రగతి భవన్లోని విక్రమార్క ఛాంబర్లో బుధవారం భేటీ ఐన కూనంనేని నియోజకవర్గానికి సంబందించిన పలు అంశాలను అయన దృష్టికి తీసుకెళ్లడంతో పాటు లేఖలు అందించారు. ఈ మేరకు భేటీ అంశాలను మీడియాకు వివరించారు. పాల్వంచ థర్మల్ విద్యుత్ కర్మాగారంలో ఇటీవల తొలగించిన ఏ, బి, సి ప్లాంట్ల స్థానంలో 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటుకు సంబందించిన ప్రక్రియను వేగవంతం చేయాలనీ, 800 యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యంతో రెండు ప్లాంట్లను ఏర్పాటు చేయాలనీ మంత్రిని కోరినట్లు తెలిపారు. కేటీపీఎస్ నందు చోటు చేసుకున్న రూ. రెండు వేల కోట్ల స్క్రాప్ కుంభకోణంలో పాత్రధారులు, సూత్రదారులు అవినీతిని, అక్రమాలు నిగ్గు తేల్చే విషయంలో జాంప్యం చోటు చేసుకుంటోందని, దీనిపై ప్రేత్యేక ద్రుష్టి సారించాల్సిన అవసరం ఉందని భట్టిని కోరినట్లు, ఈ కొంభకోణం పై సమగ్ర విచారణ జరిపించి ప్రజల ఆస్తిని కాపాడాలని కోరడంతో సానుకూలంగా స్పందించారని తెలిపారు. పిఆర్సీ కోసం చట్టబద్దంగా సమ్మె చేసిన ఉద్యోగులను అసబ్బద్దంగా బదిలీ చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఈ బదిలీలను నిలుపుదల చేయాలని కోరినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ప్రతిపాదనలో ఉన్న, జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబందించిన నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఏడు నెలల కాలంలో కొత్తగూడెం నియోజకవర్గానికి సంబంధించి అభివృద్ధి పనుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు సంపూర్ణ సహాయ సహకార అందిస్తుండటం పై కూనంనేని కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన నెమిల కేదారి గౌడ్



**సి కే న్యూస్ రాజాపేట (మహమ్మద్ జహంగీర్) ఆగస్టు 7 :**రాజపేట మండల కేంద్రంలోని బేడ బుడగ జంగాల కాలనీ లో బుధవారం ప్రమాదవశాత్తు అగ్నికి బూడిదైన అయిన చింతల ఐలయ్య ఇంటిని పరిశీలించి వెంటనే స్పందించి 5000 రూపాయలు ఆర్థిక సాయాన్ని స్వాతి చికెన్ సెంటర్ నమిలే కేదార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్ సమక్షంలో అందజేశారు. మానసిక ధైర్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు చింతల సత్తయ్య రాజు, చంద్రయ్య, వాన రాసి చంద్రయ్య, కనకయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొని పరామర్శించారు.

## 10 రూపాయల కాయిన్ తీసుకోవట్లేదా? శిక్ష తప్పదు: ఆర్ బీ ఐ



**సి.కె న్యూస్ చేగుంట ఆగస్టు 08 రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్ )** పది రూపాయల నాణేలు చెల్లవన్నది అపోహేనని %=దీ×% స్పష్టం చేసింది. ఏ డిజైన్, ఏ ఆకృతిలో ఉన్న నాణెమైనా చెల్లుతుందని, వాటిని తీసుకునేందుకు ఎవరూ నిరాకరించవద్దని తెలిపింది. నిరాకరిస్తే చట్టప్రకారం శిక్షార్హులని హెచ్చరిస్తోంది. రూ.10 కాయిన్స్ బయట వ్యాపారులెవరూ తీసుకోకపోవడంతో బ్యాంకుల్లోనే భారీ సంఖ్యలో ఉండిపోతున్నాయని పేర్కొంది. నాణేలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు చర్యలు చేపడుతోంది..

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు కల్పిస్తున్న చేగుంట ఎస్సై బాలరాజ్

**సి కె న్యూస్ చేగుంట ఆగస్టు 08 రిపోటర్ (కొండి శ్రీనివాస్ )**మెదక్ జిల్లా చేగుంట లోసైబర్ నేరాలపై జిల్లా ఎస్పీ ఆదేశానుసారం చేగుంట ఎస్ ఐ బాలరాజు ఆధ్వర్యంలో ఏఎస్ఐ రాంబాబు,చేగుంట టూ మెదక్ వెల్లే రహదారిపై ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు వారు మాట్లాడుతూ, మండలంలో ఉన్న ప్రజలు, ఎవరు ఏమి ఫోన్ చేసినా, ఓటిపి చెప్పకూడదని, బ్యాంకు నుంచి ఫోన్ చేసినాము, మీకు జాబ్ వచ్చింది, కాబ్బటి మాకు కొన్ని డబ్బులు కట్టమని చెపుతారు, ఇలాంటి మోసపూరిత ఫోన్ కాల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు చెప్పారు,



ఈ కార్యక్రమం లో ఎస్ ఐ బాలరాజు, ఏఎస్ఐ రాంబాబు, హెడ్ కానిస్టేబుల్, సత్యం, కానిస్టేబుల్ షరీఫ్, దశరత్ పాల్గొన్నారు,

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా" తెల్లం వెంకటరావు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 07,**భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ పేద ప్రజలు ఆడ బిడ్డకు పెండ్లి చేసి ఇబ్బందులు పడుకుడదానే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా 42 చెక్కులను మండల ప్రజలకు ఇవ్వడం ఆనందంగా ఉందని తెలియజేశారు...
ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్,నర్రా రాము, మామిడి పుల్లారావు, పుల్లగిరి నాగేంద్ర, చెగోండి శ్రీనివాస్, రాయల శ్రీను తదితరులు పాల్గొన్నారు

## రోడ్లు గుంతల పై నాట్లు వేస్తున్న పులిమామిడి గ్రామస్తులు








**సీ కే న్యూస్ చేగుంట ఆగస్టు 08 రిపోటర్ ( కొండి శ్రీనివాస్ )**మెదక్ జిల్లా చేగుంట మండలంలోని పులిమామిడి గ్రామం నుండి నిజాంపేట మండలంలోని కల్వకుంట గ్రామానికి వెళ్లే రహదారి మూడు కిలోమీటర్ల దూరం పూర్తిగా అద్వాన్నంగా తయారయిందని గ్రామస్థులు బుధవారం రోడ్డు పై ఏర్పడిన గుంతలలో వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గత ఏడు, ఎనిమిది ఏళ్ల నుండి ఈ రోడ్డు ఇలాగే ఉందన్నారు.పాలకులు మారిన ఈ రోడ్డును పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.పులిమామిడి నుండి కల్వకుంట కు వెళ్లే రోడ్డు మూడు కిలోమీటర్ల దూరం పూర్తిగా గుంతల మాయంగా మారిందని...గుంతల వల్ల బైక్ లు స్కిడ్ అయి కింద పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టి సమస్య ను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.ఖ


## ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు అందుకున్న సురారపు నరేష్



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**హైదరాబాద్:
ఎస్ ఎల్ పి సంస్థ మరియు ఎస్ జె ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో . బుధవారం రోజున హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభలో ప్రజా యుద్ధనౌక ఏపూరి సోమన్న, ఎల్ వి సేవా వేదిక ఛైర్మన్ ఎల్. వి కుమార్, హైకోర్టు అడ్వకేట్ రాపోలు ప్రభాకర్,ఐ వి ఎఫ్ రాష్ట్ర అద్యక్షులు ఉప్పల్ శ్రీనివాస్, స్త్రీ , శిశు సంక్షేమ శాఖ కార్పొరేషన్ ఛైర్మన్ బంద్రు శోభారాణి గార్ల చేతుల మీదుగా యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలో జనతా టీవీ లో మండల రిపోర్టర్ పనిచేస్తున్న సూరారపు నరేష్ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు అందుకున్నారు.
ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ వార్త సేకరణలో భాగంగా నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు కృషి చేసిన సందర్భంగా మండల ఉత్తమ జర్నలిస్టు అవార్డు ఇచ్చినందుకు ఎస్ ఎల్ పి చారిటబుల్ ట్రస్టు మరియు ఎస్ జె ఆర్ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు.జర్నలిస్ట్ అవార్డు తో బాధ్యత మరింతగా పెరిగిందన్నారు.
ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ పి ఫౌండేషన్ ఛైర్మన్ లక్ష్మీ ప్రసన్న, ఎస్ జె ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ లు సామ శ్రీధర్ ,పంజాల వెంకట్ గౌడ్, తెలంగాణ మహిళా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగపురం పద్మ, ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ షానూర్ బాబా, ఐ. వి. ఎఫ్. జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల తీరును మార్చుకోవాలని న్యాయవాదుల మండిపాటు.

- న్యాయవాద దంపతుల పై పోలీసుల దాడిని నిరసిస్తూ కొత్తగూడెం న్యాయవాదులు నల్ల బ్యాడ్జీల తో నిరసన.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 07,** సమాజంలో న్యాయం కోసం విధులు నిర్వహిస్తున్న న్యాయవాదుల పై పోలీసులు దాడులకు పాల్పడడం అత్యంత దారుణమని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ అన్నారు. బుధవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా కోర్టు ఆవరణలో నల్ల బ్యాడ్జిల తో నిరసన తెలియజేశారు, జనగామ జిల్లా లో బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాది గద్దల అమృతరావ్ వారి సతీమణి గద్దల కవిత దంపతులు తమ క్లైంటును కలవడానికి స్థానిక పోలీస్ స్టేషన్కు వెళ్లగా అక్కడ పోలీసులు వారిపై దాడి చేసి కొట్టడం సహించలేని నేరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు నిరసనగా నేడు కొత్తగూడెం న్యాయవాదులు నల్ల బ్యాడ్జీల తో విధులకు హాజరయ్యారని . దాడికి పాల్పడ్డ సంబంధిత పోలీసులపై చర్యలు చేపట్టి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలు భవిష్యత్తులో పునరావతం కాకుండా చూడాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షులు తోట మల్లేశ్వరరావు కార్యదర్శి ఎం ఎస్ ఆర్ రవి చంద్ర, కార్యవర్గ సభ్యులు డి రవి కుమార్, సాదిక్ పాషా ఎన్ ప్రతిభ, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## పెద్ద అంబర్పేట్ లో నెక్సా సర్వీస్ సెంటర్ ప్రారంభోత్సవం






**సీకే న్యూస్ ప్రతినిధి (రాజ్ కుమార్), ఆగస్టు 07:**కళ్యాణి మోటార్స్ ఆధ్వర్యంలో 7వ వర్క్ షాప్ అని నెక్సా లో 2వ వర్క్ అతిపెద్ద వర్క్ షాపు అని పెద్ద అంబర్పేట్ లో లక్ష్మారెడ్డి పాలెం లో ఈరోజు ప్రారంభించడం జరిగింది అని సర్వీస్ సెంటర్ హెడ్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. వారు మాట్లాడుతూ న్యూ టెక్నాలజీ జిపిఆర్ఎస్ సిస్టం ప్రతి ఏరియాలో వెహికల్ ఉందా లేదా అనేది ఈజీగా ట్రాక్ చేసి చూసుకోవచ్చని మైక్రోవేవ్ సర్వేలెన్సు టెక్నాలజీ ఆధ్వర్యంలో పనిచేస్తుంది వారు కోరారు కార్యక్రమంలో ఎండి మోహన్ రాజు, సీఈవో వెంకటేశ్వరరావు ,సీనియర్ మేనేజర్ భాస్కర్, శ్రీనివాస్ ,జోజి బాబు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.



### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 07,**
మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న నిరుద్యోగ గిరిజన యువతి, యువకులకు నైపుణ్యాల లో శిక్షణ ఇచ్చి, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించి జీవనోపాధికి సహకరించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత కంపెనీ అధికారులకు సూచించారు.
బుధవారం తన ఛాంబర్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐటిసి, కేటీపీఎస్, బి టి పి ఎస్, జెన్కో, నవభారత్ కంపెనీల, మేనేజర్లతో గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి చేపట్టవలసిన కార్యాచరణ గురించి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలో పై చదువులు చదువుకొని ,ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగులైన యువతి, యువకులకు వారి విద్యార్హతను బట్టి కంపెనీలలోని వివిధ కోర్సులలో ఉచిత వసతి తో పాటు నైపుణ్య శిక్షణను అందించి అవకాశాలు కల్పించాలని అన్నారు. జీవనోపాధికి పనికి వచ్చే శిక్షణలు సోలార్ ,లార్జెస్ట్, వెబ్ డేవలపింగ్, డ్రైవింగ్, మహిళలకు కుట్లు అల్లిలు, ఎంబ్రాయిడరింగ్ శిక్షణలు అందించి వారి జీవనోపాధికి దోహదపడాలని అన్నారు. అలాగే ఐటీసీ, నవభారత్ కంపెనీ ద్వారా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలకు, జిపిఎస్ స్కూల్ లకు, నోటు బుక్స్ మరియు అంగన్వాడి సెంటర్లకు సబ్ సెంటర్లకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అవసరమయ్యే మెటీరియల్ను అందించి సహకరించాలని అన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ గిరిజన యువతి ,యువకులకు తప్పని సరిగా వివిధ కోర్సులలో శిక్షణ ఇచ్చి వారి జీవనోపాధికి తప్పనిసరిగా సహకారం అందించే విధంగా కృషి చేయాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏపీ ఓ పవర్ మునీర్ పాషా, ఐ టి సి చీఫ్ మేనేజర్ చంగల్ రావు, నవభారత్ డిప్యూటీ మేనేజర్ శ్యాం కుమార్ కవాడియా, కే టి పి ఎస్, బి టి పి ఎస్ మేనేజర్లు వెంకటేశ్వర్లు వెంకటేశ్వ ర్రావు, రమేష్, జేడీఎం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కన్నేటి వెంకన్నకు దయాకర్ రెడ్డి నివాళులు



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పాలేరు నియోజకవర్గ బీ బ్లాక్ మాజీ అధ్యక్షులు, మంగళగూడెం మాజీ సర్పంచ్ కన్నేటి వెంకన్న (60) బుధవారం మృతి చెందారు. ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా ఆయన అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.

# సింగరేణిలో 327 పోస్టులకు ప్రశాంతంగా ముగిసిన పరీక్షలు.

- 7 జిల్లాల్లోని 32 పరీక్ష కేంద్రాల్లో నిర్వహణ పరీక్షకు హాజరైన 29,291 మంది అభ్యర్థులు... 84 శాతం హాజరు.
- వారం రోజుల్లో కీ విడుదల... అభ్యంతరాల స్వీకరణ
- సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 07,** సింగరేణి లో 327 ఎక్స్ టర్నల్ ఉద్యోగాల భర్తీకి ఈ నెల 6, 7 తేదీల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్షలను విజయవంతంగా నిర్వహించినట్లు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ బుధవారం తెలిపారు. మేనేజ్ మెంట్ ట్రెయినీ ( ఈ అండ్ ఎం) -42 పోస్టులకు, మేనేజ్ మెంట్ ట్రెయినీ (సిస్టమ్స్)-07 పోస్టులకు, జేఎంఈటీ -100, అసిస్టెంట్ ఫోర్మెన్ ట్రెయినీ (మెకానికల్) -09, అసిస్టెంట్ ఫోర్మెన్ ట్రెయినీ(ఎలక్ట్రికల్)-24, ఫిట్టర్ ట్రెయినీ-47, ఎలక్ట్రిషియన్ ట్రెయినీ-98 పోస్టులకు పరీక్షలు పూర్తయ్యాయన్నారు. రాష్ట్రం లోని 7 జిల్లాల్లో 32 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించగా.. 29,291 మంది హాజరైనట్లు తెలిపారు. 84 శాతం హాజరు నమోదైందన్నారు. వారం రోజుల్లో ప్రాథమిక కీ విడుదల చేస్తామని.. దానిపై అభ్యంతరాలను స్వీకరించడానికి గడువును ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెలాఖరులోగా ఫలితాలను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. గత నెల 20, 21వ తేదీల్లో 272 పోస్టులకు, తాజాగా 327 పోస్టులకు విజయవంతంగా పరీక్షలు నిర్వహించడంతో ఈ ఏడాది సింగరేణి ఆధ్వర్యంలో నిర్దేశించుకున్న 599 ఎక్స్ టర్నల్ పోస్టులకు సంబంధించిన పరీక్షలు పూర్తయ్యాయన్నారు. ఈ కంప్యూటర్ ఆధారిత పరీక్షల సందర్భంగా పూర్తి పారదర్శకంగా బయో మెట్రిక్, ఐరిష్ పరికరాల ద్వారా అభ్యర్థుల వివరాల నమోదు, తనిఖీ చేపట్టారు. సి సి కెమెరాల నిఘా మధ్యన విజయవంతంగా పరీక్షలు నిర్వహించినట్లు సీఎండీ ఎన్.బలరామ్ ప్రకటించారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం ద్వారా పరీక్షల నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో ఎవరి ప్రమేయం ఉండదని, ఎటువంటి రికమండేషన్ లకు తావు ఉండదని కనుక సింగరేణి లో ఉద్యోగాలు ఇప్పిస్తామని. ఎవరైనా మోసగాళ్లు మాయ మాటలు చెప్తే నమ్మి మోసపోవొద్దని, అటువంటి వారి వివరాలను సింగరేణి విజిలెన్స్ విభాగానికి, పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని సి అండ్ ఎండి ఎన్. బలరామ్ కోరారు. పోస్టుల వారీగా అభ్యర్థుల హాజరు ఇలా.. అసిస్టెంట్ ఫోర్మెన్ ట్రెయినీ (ఎలక్ట్రికల్) పోస్టు కు 3491 , జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రెయినీ పోస్టులకు 5001 మంది, ఎలక్ట్రిషియన్ ట్రెయినీ పోస్టుకు 5539 మంది, ఫిట్టర్ పోస్టుకు 3666 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ (ఈ అండ్ ఎం) పోస్టుకు 7965 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ (సిస్టమ్స్) పోస్టుకు 1708 మంది, అసిస్టెంట్ ఫోర్మెన్ (మెకానికల్) పోస్టుకు 1921 మంది హాజరయ్యారు.

## లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను బయటకు తీసుకొచ్చిన పోలీసులకు కమిషనర్ అభినందన

**లిఫ్టు డోర్లు తెరుచుకోక నలభై నిమిషాల పాటు ఇబ్బంది పడ్డ విద్యార్థులు**



**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:** లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను పోలీసులు బయటకు తీసుకొచ్చిన ఘటన ఉప్పల్ స్కైవాక్ వద్ద మంగళవారంనాడు జరిగింది. ఉప్పల్ రింగ్ రోడ్డు చౌరస్తాలోని స్కైవాక్ లిఫ్టులో విద్యార్థులు ఇరుక్కుపోయి దాదాపు నలభై నిమిషాల పాటు డోర్లు ఓపెన్ కాక లోపలే ఇబ్బంది పడిన ఈ ఘటనలో జ్యోతి, వాసవి, జాన్సన్ అనే ముగ్గురు విద్యార్థులు మెట్రోస్టేషన్ వైపు వెళ్లేందుకు ఉప్పల్ రింగ్ రోడ్డులోని స్కైవాక్ లిఫ్ట్ ఎక్కారు. బయటకు వెళ్లేందుకు ఎంతసేపటికీ డోర్లు ఓపెన్ కాకపోవడంతో ఆందోళన చెంది 100కు కాల్ చేశారు. సమాచారం అందిన తక్షణమే స్పందించిన ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు వెళ్లి లిఫ్ట్ డోర్ పగలగొట్టి విద్యార్థులను బయటకు తీసుకొచ్చారు.

కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపిఎస్ గారు పెట్రో కార్ మరియు బ్లూ కోల్ట్స్ వంటి క్షేత్రస్థాయి విధి నిర్వహణలో మహిళా సిబ్బందికి కూడా మరింత ప్రాధాన్యత ఇస్తూ వారి శక్తియుక్తులను మరియు ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పిస్తున్నారు. తద్వారా సామాన్య ప్రజలు, మహిళలు మరింత ధైర్యంగా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువస్తున్నారు. ఈ ఉప్పల్ స్కైవాక్ వద్ద ఘటనలో మహిళా కానిస్టేబుళ్లు కూడా తోటి పురుష సిబ్బందితో పాటు శక్తివంచన లేకుండా శ్రమించి లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను బయటకు తీసుకురావడం జరిగింది. ఈ ఘటనలో సమన్వయంతో వ్యవహరించి, ఎంతో శ్రమించి విద్యార్థులను రక్షించిన కానిస్టేబుల్ ఝాన్సీ మరియు ఇతర కానిస్టేబుళ్లను కమిషనర్ అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఉప్పల్ స్టేషన్ హౌజ్ అధికారి ఎలక్షన్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ట్రాఫిక్-1 లక్ష్మీమాధవి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచాన్ని మార్చే ఆయుధం విద్యే.

**-బీరెడ్డి సాంబశివ,ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 07,** పాల్వంచ పట్టణ కేంద్రంలో జరుగుతున్న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాస్థాయి విద్యా ,వైజ్ఞానిక శిక్షణా తరగతులు రెండవ రోజు మొదటి క్లాసు ప్రపంచీకరణ విద్యారంగం పై ప్రభావం అనే అంశంపై ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి బి రెడ్డి సాంబశివ బోధించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చడానికి ఉపయోగించే అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య అని నెల్సన్ మండేలా అన్నారనీ, సమాజంలో విద్య యొక్క పాత్రను నొక్కి చెప్పారనీ, ఏది ఏమైనప్పటికీ, ప్రస్తుత సమాజంలో, నయా ఉదారవాద విధానాల ప్రభావం కారణంగా సమాజంలోని కొన్ని వర్గాలకు విద్య అందడం పరిమితంగా మారిందన్నారు.

ప్రస్తుత ప్రపంచ క్రమం నయా ఉదారవాద విధానాల తో కూడుకున్నదని, అభివృద్ధి చెందుతున్న దేశాలలో విద్యా విధానం రూపకల్పనకు అయా ఉదారవాద విధానాలు ఆదర్శవంతమైనవిగా చెప్పుకుంటున్నారని అయితే, ఈ విధానాలు అసమానతలను తీవ్రతరం చేస్తున్నాయని అన్నారు. భారతదేశంలో అనేక అధ్యయనాల్లో 1991లో అమలు చేసిన సరళీకరణ విధానాలు వర్గ అసమానతలను పెంచి పోషిస్తున్నాయని అన్నారు. దేశంలో కామన్ విద్యా విధానం రావాలని, అందరికీ సమాన అవకాశాలు ఉండాలనీ అన్నారు. దేశంలో సోషలిస్టు తరహా ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి విద్యార్థులు భవిష్యత్తులో పనిచేయాలని కోరారు.



**54 ఏండ్ల త్యాగాల తోవలో పయనిద్దాం.**

- విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పని చేద్దాం విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతుల్లో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పిలుపు

- విద్యారంగంలో ఫాసిస్ట్ మూకల భావ దాడిని తిప్పి కొట్టండి

-టి నాగరాజు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి

రెండవ రోజు రెండవ క్లాసు ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమ చరిత్ర అనే అంశం పై ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు బోధించారు. దేశ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు ఎస్ఎఫ్ఐ చూపించిన 54 ఏండ్ల త్యాగాలతో పయనిద్దాం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయని, పాఠశాల విద్యా, కళాశాల విద్య, యూనివర్సిటీ విద్య, సంక్షేమ వసతి గృహాల్లో తీవ్రమైన సమస్యలు ఉన్నాయన్నారు. ఆయా సమస్యలకు పరిష్కారం కోసం భవిష్యత్తులో పనిచేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న నేల కొలది ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వసతి గృహ విద్యార్థుల మెనూ ఛార్జీలు పెంచాలని, సకాలంలో డైట్ బిల్లులు ఇవ్వాలని కోరారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విద్యారంగాన్ని మరింత అంధకారంలోకి నెడుతోందనీ, ఫాసిస్ట్ మూకలు విద్యారంగంపై చేస్తున్న భావదాడిని తిప్పి కొట్టాలని, మతోన్మాద భావజాలాన్ని ఎండగట్టాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి వీరభద్రం, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సంద్ర భూపేందర్, భవ్య జిల్లా సహాయ కార్యదర్శి మందా నాగకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేతన్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటు,వారి సమస్యలను పరిష్కరిస్తాం .







**నేతన్నలకు సబ్సిడీలతో పాటు అన్ని విధాలుగా ఇన్సూరెన్స్ కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం ...**

**ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య....**

**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 07:** నేతన్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి సమస్యలను పరిష్కస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అన్నారు.బుధవారం నాడు జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని రాయగిరి క్రాస్ నుండి జిల్లా కలెక్టరు కార్యాలయం వరకు చేనేత కార్మికుల భారీ ర్యాలీని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే లతో కలిసి ప్రారంభించారు.కలెక్టరేటులో చేనేత కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ....చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా వుంటుందని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.1905 లో విదేశీ వస్త్రం వద్దు స్వదేశీ వస్త్రం ముద్దు అని ఉద్యమం చేపట్టడం జరిగిందని, 2015 ఆగష్టు 7 నుండి జాతీయ చేనేత దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. అగ్గిపెట్టెలో పట్టే చీరలు నేసిన నేతన్నలు పస్తులుండకూడదని అన్నారు.బతుకమ్మ చీరల బకాయిలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 150 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. నేతన్నలకు సబ్సిడీలతో పాటు అన్ని విధాలుగా ఇన్సూరెన్స్ కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, బయట రాష్ట్రాల మాదిరిగా నేతన్నలకు లబ్ధిచేకూర్చేలా చేస్తామని, జి.ఎస్.టి. తగ్గించేలా కృషి చేస్తామని,నేతన్నల సమస్యలను, డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తెచ్చి వారి ఆర్థిక సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...బట్టను మనిషికి ఇచ్చింది నేతన్నేనని, అలాంటి నేతన్నల బాగు కోసం రైతు భరోసా లాగా నేతన్న భరోసాకు కృషి చేస్తామని తెలిపారు.నేతన్నల ఆర్థిక స్థితిగతులు పెరిగేలా అందరూ ఆలోచించాలని, నేతపైనే వారి కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని,నేత పురాతనమైనదని,అనాది ఈ ఆచార సాంప్రదాయాలను నిలబెట్టుకుంటూ రాబోయే తరాలకు వారి కళను అందిస్తున్నారని అన్నారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పోచంపల్లి కళను మనం కాపాడాల్సి వుందని అన్నారు.రాష్ట్రపతి పోచంపల్లి సందర్శనకు వచ్చినప్పుడు ఏర్పాటు చేసిన చేనేత కళల స్టాల్స్ అద్భుతంగా వున్నాయని, ఆ చీరలపై వారి కష్టం కన్పించిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాతో 60 లక్షల మంది రైతులకు 31 వేల కోట్లతో మేలు చేసిందని, రాష్ట్రం మొత్తం మీద 2 లక్షల నేతన్నల కుటుంబాలు ఉంటాయని, వీరికి కూడా నేతన్న భరోసాకు కృషి చేస్తామని తెలిపారు. తయారీ చేసిన వస్త్రాలను 30 శాతం ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చూస్తామని, పోచంపల్లికి హ్యాండ్లూమ్ టెక్నాలజీ తెస్తామని, నేతన్నల సమస్కలను పరిష్కరించి మేలు చేస్తామని తెలిపారు.జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే మాట్లాడుతూ...చేనేత వృత్తి కాదు ఒక సంస్కృతి అని, స్వదేశీ ఉద్యమంతో ఊపందుకున్న చేనేత కళా సంస్కృతిని ఒక తరం నుండి ఇంకొక తరానికి అందిస్తూ కాపాడుతున్నారని అన్నారు.తెలంగాణలో చారిత్రకత కలిగిన ఈ జిల్లాలో పోచంపల్లి డిజైన్ ప్రసిద్ధి పొందిందని అన్నారు. ఇంత ప్రసిద్ధి పొందిన కళ కాబట్టి పోచంపల్లి చేనేత కుటుంబాలను కలవడానికి గత డిసెంబరులో రాష్ట్రపతి వచ్చారని తెలిపారు. మన దగ్గర నెపుణ్యంతో పాటు కలర్ తయారీ కూడా అద్భుతంగా ఉందని అన్నారు.జిల్లాలో 6672 చేనేత మగ్గాలకు, 2240 మరమగ్గాలకు జియో ట్యాగ్ చేయబడ్డాయని తెలిపారు. నేతన్నకు చేయూత క్రింద 11,888 చేనేత కార్మికులు నమోదు చేసుకోవడం జరిగిందని, వీరికి రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ల క్రింద 44 కోట్ల 63 లక్షలు వారి పొదుపు ఖాతాలలో జమ కావడం జరిగిందని,1070 మరమగ్గాల కార్మికులకు మ్యాచింగ్ గ్రాంట్ క్రింద ఒక కోటి 61 లక్షలు వారి ఖాతాలలో జమ కావడం జరిగిందని తెలిపారు. నేతన్న బీమా పథకంలో 10,686 మంది కార్మికులను చేర్చడం జరిగిందని,వివిధ కారణాలతో మరణించిన 50 మందికి 5 లక్షల చొప్పున 2 కోట్ల 50 లక్షలు వారికి కుటుంబాలకు అందించడం జరిగిందని తెలిపారు.ప్రధానమంత్రి చేనేత ముద్ర లోన్ యోజన క్రింద బ్యాంకుల ద్వారా అర్హత కలిగిన 228 చేనేత కార్మికులకు ఒక కోటి 14 లక్షలు ఋణాలు మంజూరు చేయడం జరిగిందని, జాతీయ చేనేత అభివృద్ధి పథకం క్రింద జిల్లాలో 7 చేనేత క్లస్టర్స్ మంజూరు అయ్యాయని, ఈ క్లస్టర్స్ ద్వారా మొత్తం 1755 మంది లబ్ధిదారుల కొరకు 9 కోట్ల 72 లక్షలు మంజూరై 3 కోట్ల 48 లక్షలు విడుదల కాబడి చేనేత కార్మికులకు మగ్గాలు, పరికరాలు అందించబడ్డాయని తెలిపారు.కార్యక్రమంలో చేనేత సొసైటీల ప్రతినిధులు గర్దాసు బాలయ్య, పిల్లలమర్రి శ్రీనివాసులు, దుడుక ఉప్పలయ్య చేనేత రంగం పరిస్థితులపై మాట్లాడారు.కార్యక్రమంలో చేనేత రంగంలో విశేష కృషి చేసిన నేతన్నలకు సన్మానం చేయడం జరిగింది.కార్యక్రమంలో నేతన్నకు చేయూత, నేతన్న బీమా చెక్కులను అందించారు.తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా చేనేత కళను కాపాడుతామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.కార్యక్రమంలో డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టరు కామిల్ అహ్మద్, చేనేత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# స్వర్ణగిరీశునికి 108 బంగారు తామెర పుష్పాలతో అష్టాదశ పాద పద్మార్చన

**శ్రీ మహాలక్ష్మికి నవ కలశ ఆరాధన..భక్తులకు గో పృష్ట దర్శనం**

**కన్నుల పండుగగా శ్రీ వెంకటేశ్వర పద్మావతి అలివేలు మంగమ్మల కళ్యాణం**

**సి కే న్యూస్ (సంపత్ ) ఆగస్ట్ 07:** యాదాద్రి తిరుమల స్వర్ణగిరి క్షేత్రంలో బుధవారం రోజు శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ప్రీతికరమైన శ్రావణమాసం రెండవ రోజు సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ పద్మావతి అమ్మవారికి ఘనంగా కుంకుమార్చన. ఆలయ ముఖ మండపంలో అమ్మవారికి సకల బంగారాభరణాలు పట్టు వస్త్రాలు పూలమాలలతో అలంకరింపు. ఆపై సహస్రనామాలను పటిస్తూ పద్మావతి అమ్మవారికి మహిళా భక్తులచే ఘనంగా కుంకుమార్చన నిర్వహించిన అనంతరం మంగళహారతులను సమర్పించారు. స్వామివారి నిత్య కైంకర్యములలో భాగంగా బుధవారం రోజు 5 గంటలకు సుప్రభాత సేవ అనంతరం భక్తులకు గో పృష్ట దర్శనం. 5 గంటల 30 నిమిషాలకు సువర్ణ బిందె తీర్థం , 7 గంటలకు స్వామివారికి వేయి నామాలను పటిస్తూ స్వర్ణగిరిశునికి సహస్రనామార్చన సుదర్శన నరసింహ హోవనం అనంతరం ఆలయ ఆవరణలో పలు రకాల పూలదండలతో స్వామివారికి తోమాల సేవ. శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి నవ కలశ ఆరాధన పంచామృతాలు పాలు , పెరుగు , తేనె , నెయ్యి , పంచదార మరియు పలు రకాల పండ్ల రసాలతో సుగంధ పసుపు కుంకుమలతో శ్రీ పద్మావతి అమ్మవారికి ఘనంగా అభిషేకాలు అనంతరం మంగళహారతులు. 10 గంటల 30 నిమిషాల నుండి 12 గంటల వరకు స్వామివారి నిత్య కళ్యాణం లలో భాగంగా నేడు సుమారు 40 మంది దంపతులచే స్వామివారి కళ్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవముగా నిర్వహించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3 వేల మందికి పైగా భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామివారికి మాడవీధులలో ఊరేగిస్తూ భక్తులందరూ గోవింద నామాలను పటిస్తూ మేళ తాళాల మంగళ వాయిద్యాల నడుమ స్వర్ణగిరిశునికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉదయదేవేరులతో కూలిన స్వామి వారు స్వలంకార భూషితులై వైభవ్పవ మండపం నుండి కొలువు మండపానికి విచ్చేసి దేదీప్యమానంగా ప్రకాశిస్తున్న సహస్ర దీపాల నడుమ ఉయ్యాలలో స్వామి వారు ఉదయదేవేరుల సమేతంగా భక్తులకు దర్శనమిచ్చినట్లు ఆలయ ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి గోపికృష్ణ



మురళీకృష్ణలు తెలియజేశారు.

# పాలేరు ఎడమ కాలువ నుంచి నీటిని విడుదల చేసిన మంత్రి పొంగులేటి



సికె న్యూస్ ప్రతినిధి పాలేరు
కూసుమంచి మండలం పాలేరు లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కామెంట్స్..
పాలేరు నియోజకవర్గంలో వర్షాలు కురుస్తున్నప్పటికీ చెరువులు పూర్తి స్థాయిలో నిండలేదు..
ఇప్పుడు విడుదల చేసిన సాగర్ జలాలను అవసరమైన మేరకు పంటలకు వాడుకోవడం తో పాటు చెరువులను కూడా నింపుతాం..
పాలేరు ఎడమ కాలువ నుంచి విడుదల చేసిన నీరు తెలంగాణా లో 2లక్షల 75 వేల ఎకరాలు, ఆంధ్రాలో 1లక్ష 20 వేల ఎకరాలకు అందుతుంది..
గత సీజన్లో డ్యాముల్లో తగినంత నీరు లేకపోవడంతో ఒక పంటకే నీటిని విడుదల చేశారు.
దేవుళ్ళు దీవించబట్టే ఇందిరమ్మ రాజ్యంలో రెండు పంటలకు సరిపడా నీరు వచ్చింది..
కృష్ణా బేసిన్లో నీటి కొరత ఏర్పడితే సీతారామ ప్రాజెక్టు ద్వారా నీటిని అందించేందుకు వీలైనంత తొందరగా పూర్తి చేస్తాం..
ఈనెల 15 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సీతారామ ప్రాజెక్టును ప్రారంబించుకోబోతున్నాం

# జలశక్తి అభియాన్ కేంద్ర బృంద సభ్యులు జిల్లా లో విస్తృత పర్యటన.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 07,
బుధవారం జల శక్తి అభియాన్ కేంద్ర బృందం సభ్యులు అయిన ఆసిఫ్ ఇస్మాయిల్ ఖాన్ డిప్యూటీ సెక్రటరీ, గ్రౌండ్ వాటర్ టెక్నికల్ అధికారి శ్రీనివాస విటల్ లక్ష్మీదేవిపల్లి మండలంలోని రేగళ్ల బావోజీ తండా, గట్టు మల్ల, మైలారం, బంగారు చెలక మరియు బొజ్జలగూడెం గ్రామ పంచాయతీలలోని ఉపాధి హామీ ద్వారా మంజూరై ,నీటి సంరక్షణను కాపాడే లేదా అభివృద్ధి చేసే పనులను పరిశీలించారు.
ఇందులో భాగంగా రేగళ్ల , బావోజీ తండా గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న అటవీ భూమిలో ఉపాధి హామీ పథకం ద్వారా హరితవనాలు అభివృద్ధిలో భాగంగా 12 ఎకరాల అటవీ భూమిలో 6, 000 అటవీ, మరియు పండ్ల మొక్కలను నాటింరు. ఇట్టి పనిని మరియు మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినారు .తిరిగి ఇవే మొక్కలు నవంబర్ మాసంలో తిరిగి పరిశీలిస్తామని తెలియజేశారు.
పర్యటనలో భాగంగా గట్టుమల్ల గ్రామ పంచాయతీలో షెడ్యూల్ ట్రైబ్ కులానికి చెందిన వాసం . సుభద్ర పొలంలో ఉపాధి హామీ ద్వారా మంజూరై నిర్మాణం పూర్తయిన పామ్ పాండ్ ను పరిశీలించారు ఇక్కడ నిర్మాణం జరిగిన ఫారం పాండ్ వల్ల ఉపయోగంను లబ్ధిదారుని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. బురదలో కూడా నడుచుకుంటూ వెళ్లి పని ప్రదేశంలోని పరిశీలించారు. దీనివల్ల నీటి సంరక్షణలో భాగంగా పేద, షెడ్యూల్ ట్రైబ్ లబ్ధిదారులకి వ్యవసాయం అభివృద్ధి చేసుకొనుటకు ఎంతో ఉపయోగపడుతుందని రైతు తెలిపారు.
అలాగే బంగారు చిలక రైతు పట్టాభి వారి భూమిలో నిర్మించిన ఊట కుంట నిర్మాణమును పరిశీలించారు. ఇది డి ఆర్ డి ఓ కార్యాలయం నుండి వాటర్ షెడ్ పథకం ద్వారా ఇట్టి పనిని మంజూరు ఇచ్చి 2022లో పూర్తి చేశారు. ఈ పనుల వలన సుమారుగా 150 అడుగుల లోతులో ఉన్న నీటిని నీటి సంరక్షణలో భాగంగా చేసిన పని ద్వారా ప్రస్తుతం మరియు గత సంవత్సరం కూడా దగ్గరలో ఉన్న బోర్ వెల్ నుండి నీరు ఎటువంటి మోటారు లేకపోయినా పైకి నీరు ఉబికి రావడం జరుగుతుంది. అట్టి బోరు బావులను కూడా పరిశీలించారు.
అలాగే మైలారం గ్రామ పంచాయితీలోని,సాక్ష్యం అంగన్వాడి పథకం కింద అంగన్వాడి సెంటర్లో రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ని పరిశీలించారు.
పర్యటనలో భాగంగా గట్టు మల్ల గ్రామ పంచాయతీలో గంగమ్మ కాలనీ నందు నీటి సంరక్షణలో భాగంగా బోర్వెల్ దగ్గరలో కమ్యూనిటీ సోక్ పిట్ పనిని ప్రారంభించారు. గట్టు మల్ల గ్రామ పంచాయతీ పరిధిలోని అల్లి. వీరన్న చెరువు పూడికతీత పనులను గత సంవత్సరం చేయడం వల్ల నీటి సామర్థ్యం పెరిగి ప్రస్తుతం అలుగుల ద్వారా ఎక్కువ నీళ్లు కిందకి వెళ్లడాన్ని పరిశీలించారు. అలాగే పాఠశాలలో మొక్కలను కూడా పరిశీలించారు.
అనంతరం భూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ కార్యాలయం లో మహిళా సంఘాల తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో నీటి పొదుపు పై మహిళ ల కు అవగాహన కల్పించారు. వీరితో పాటు డి ఆర్ డి ఓ విద్యా చందన , అదనపు డిఆర్డిఓ రవి, ఎంపీడీవో లక్ష్మీదేవి పల్లి,ఎం పి డి ఓ జామలారెడ్డి బూర్గంపహాడ్, ఎంపీ ఓ లక్ష్మీదేవి పల్లి,వాటర్ షెడ్ పిఓ వీరన్న , ఉపాధి హామీ సిబ్బంది (ఏపీవో, ఇంజనీరింగ్ కన్సల్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్స్), గ్రామపంచాయతీ సెక్రటరీలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు.



కొత్తపేట గ్రామానికి చెందిన రొయ్యల లక్ష్మయ్య అకాల మరణం చెందినడంతో, విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ కామ్లేకార్ నవీన్ కుమార్, తాజా మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్,తాజా మాజీ మండల కొఆప్షన్ సభ్యులు జమాల్ ఖాన్, తాజా మాజీ ఉప సర్పంచ్ నరేష్ యాదవ్, తాజా మాజీ వార్డ్ సభ్యులు జగన్ రెడ్డి, కృష్ణ, నాయకులు మామిడి యాదయ్య గౌడ్, నిర్దవెల్లి ఆంజనేయులు, కామ్లేకార్ శ్రీనివాస్, దానగల్ల వెంకటేష్, మసిఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టం ద్వారా వక్ఫ్ బోర్డు ఆస్తులను అమ్మే కుట్రను విరమించుకోవాలి

**వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటి యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్**



సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 07:వక్ఫ్ సవరణ పేరుతో వక్ఫ్ బోర్డు ఆస్తులు అమ్మటానికి ప్రయత్నిస్తున్న మోడీ ప్రభుత్వం వెంటనే పార్లమెంట్ లో ప్రవేశ పెట్టె బిల్లును క్యాన్సల్ చేయాలనీ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దేశంలో అతిపెద్ద స్థాయిలో సంపద,ఉన్న వక్ఫ్ సంస్థకు సంభంధించిన వక్ఫ్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పలు సవరణలు చేస్తోందని గత కొన్ని,రోజులుగా సామాజిక మధ్యమాలలో,వార్తలు వస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టంలో సవరణలు చేసేందుకు వక్ఫ్ సంబంధిత వర్గాన్ని ఎవరిని స%శీ%ప్రదిం చకుండా ఎటువంటి సవరణలు చేపట్టబోతోందో,అలాగే వక్ఫ్ బోర్డు సవరణ చట్టం బిల్లులో ఏముందో,ఎవరికి ఎటువంటి సమాచారం తెలియదు కాబట్టి సవరణ చట్టానికి సంబంధికిన డ్రాఫ్ట్ బిల్లును అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు,అలాగే వక్ఫ్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో పాటు జాతీయ సంస్థలైనా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు,జమియత్ ఉలేమా ఏ హింద్, జమాత్ ఇస్లామీ హింద్, ఉలేమా కౌన్సిల్,సున్ని జమాత్,షియా జమాత్ తదితర,ముస్లిం సంఘాలతో పాటు ప్రతి రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు డ్రాఫ్ట్ బిల్లును పంపి అనుభ వజ్ఞులైన,కమిటీల ద్వారా కేంద్ర ప్రభుత్వం అభిప్రాయాలు సేకరించిన తరువాతనే వక్ఫ్ సవరణ బిల్లునుపార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేసారు.వక్ఫ్ బోర్డు పై కుట్ర పన్నుతున్న మోడీ ప్రభుత్వం.
కేంద్రం లోని మోడీ ప్రభుత్వం ఒక వర్గం పై కక్ష పూరితంగా వ్యవహారిస్తూ,వారికి చెందిన వక్ఫ్ బోర్డు ఆస్తుల పై కన్నేసిందని,ఆగ్రహం వ్యక్తం చేశారు.వక్ఫ్ బోర్డు చట్టాలలో 40,సవరణలు చేయాలని కేంద్ర కాబినెట్ సమావేశం అయ్యి అంగీకరించడం దురదృష్ట కరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వారం వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ను పార్లమెంట్ లో ప్రవేశపెట్టె అవకాశంఉందని ఇండియా,కూటమి తో పాటు ఎన్డిఏ కూటమి లో ఉన్న బీజేపేతర ప్రాంతీయ పార్టీ లు కూడా వ్యతిరేకించాలని కోరారు.ఇలా మోడీ ఒక వర్గాన్ని టార్గెట్ చేస్తూ వారి మత స్వేచ్ఛ హక్కును ఉల్లంగిస్తున్నారని వెంటనే బిల్లును క్యాన్సల్ చేయాలనీ డిమాండ్ చేసారు.

# ఉచిత స్వయం ఉపాధి వృత్తి విద్యా శిక్షణ పొందిన మహిళలకు రాత పరీక్ష.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 07,
కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు బుధవారం సింగరేణి సేవా సమితి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ మొదలగు వృత్తి విద్య శిక్షణను ఆర్థిక సంవత్సరం 2023-24లో పూర్తి చేసిన మహిళలకు రాత పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు మరియు కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి షాలెం రాజు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ అందిస్తున్న ఉచిత స్వయం ఉపాధి శిక్షణను పొందిన మహిళలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా ఉండాలని అలాగే నిరుద్యోగతను తగ్గించుటకు మహిళలకు, గృహిణులకు ఈ అవకాశం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని మరియు ఈ వృత్తి శిక్షణను నేర్చుకున్న మహిళలు తమ ద్వారా ఇతరుల కు జీవనోపాధి కల్పించే విధంగా ఉండాలని తెలియజేశారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం 2024-25 గాను కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కోర్సులలో చేరిన మహిళలు మరియు గృహిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్ మరియు బ్యూటిషన్ కోర్సులలో వృత్తి శిక్షణను పొందిన మొత్తం 375 మంది మహిళలకు గాను 206 మంది మహిళలకు ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు రుద్రంపూర్ గౌతమ్ పూర్, రామవరం మరియు ములుగు గూడెం మహిళలకు రాత పరీక్ష నిర్వహించారు. గురువారం న సత్తుపల్లి నందు శిక్షణ పొందిన మిగిలిన 159 మంది మహిళలకు సత్తుపల్లి లోని వివిధ సేవా సెంటర్ నందు రాత పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.
ఈ పరీక్ష నిర్వహణలో సీనియర్ పిఓ ఎం. మురళి, శ్రీమతి భవాని రవీందర్, డి. శివ కుమార్ సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ (హైదరాబాద్) బి.నరేష్, ఖాదీ గ్రామ ఉద్యోగ్ మహా విద్యాలయ అధికారి, సిహెచ్.సాగర్ కొత్తగూడెం ఏరియా సేవ కో-ఆర్డినేటర్ , సేవా సెక్రటరీలు అనిత, ఇతర వృత్తి శిక్షణ ఇచ్చు అధ్యాపకులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

# చేయి చేయి కలుపుదాం మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం.

- గంజాయి రవాణా చేసిన సేవించిన శిక్షార్హులు.
- ఎస్సై రాజేష్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 07,
చేయి చేయి కలుపుదాం మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం అంటూ బూర్గం పహాడ్ ఎస్ఐ రాజేష్ పిలుపునిచ్చారు. మంగళవారం అదనపు ఎస్ఐ నాగబిక్షం, సిబ్బందితో కలిసి గంజాయి నిర్మూలన వాల్ పోస్టర్ల ద్వారా ప్రచారం నిర్వహించారు ఈ ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గంలో పయనించకుండా తల్లిదండ్రులు నిత్యం గమనిస్తూ ఉండాలని వారి పట్ల బాధ్యత వ్యవహరించాలని అన్నారు. వారి రోజువారి కార్యకలాపాలపై నిఘా పెట్టాలని సూచించారు . చెడు వ్యసనాలకు లోన్ అవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నిషేధిత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే 8712682133/ 8712682135 నంబర్లకు సమాచారం అందించి గంజాయి రహిత మండలంగా అలాగే గంజాయి రహిత జిల్లాగా చేయడంలో మండల ప్రజలు కర్తవ్యం గా భావించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు పాఠశాలను దత్తత తీసుకున్న ఎమ్మెల్యే

**అభినందనలు తెలిపిన వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్**

పెబ్బేరు ఆగస్టు07 (సీ కే న్యూస్)వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దత్తత తీసుకుంటున్నట్లు తెలపడంతో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ హర్ష వ్యక్తం చేశారు.చిన్నప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలోని చదువుతూ ఇంటర్ కూడా అక్కడ చదువుకున్న పాఠశాలను ఎమ్మెల్యే దత్తత తీసుకోవడంతో ఆయన పెబ్బేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పట్టణ, మండల పూర్వ విద్యార్థుల తరఫున అభినందనలు తెలిపారు.



CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# చపాతీలు మిగిలిపోయాయా.. అయితే ఇలా చేయండి..

ఇంట్లో నలుగురు ఉన్నప్పుడు... ఎక్కడ సరిపోవేమోనని చాలా చపాతీలు చేస్తారు. కానీ సరిగ్గా తినకపోవడం వల్ల కొన్ని తెల్లారికి మిగులుతాయి. అప్పుడు వాటిని కేవలం పడేయడం ఇష్టం లేక తింటారు చాలామంది. కానీ ఆ మిగిలిన చపాతీలతో చాలా వెరైటీలు చేసుకోవచ్చు. అవునా! అని ఆశ్చర్యపోతున్నారా? ఇంట్లో ఎప్పుడు చపాతీలు ఎలాంటి వంటకాలు తయారు చేసుకోవచ్చో తెలుసుకుందాం. . .

**చపాతి నూడుల్స్ తయారీకి కావాల్సినవి**

చపాతీలు ...ఐదు
వెల్లుల్లి తరుగు – ...ఒక టీ స్పూన్
పచ్చిమిర్చి తరుగు –... ఒక టీస్పూన్
ఉల్లిగడ్డ తరుగు... పావు కప్పు
ఉల్లికాడ తరుగు – ...నాలుగు టేబుల్ స్పూన్లు
క్యారెట్ తురుము ...– పావు కప్పు
క్యాబేజీ తరుగు... – పావు కప్పు
క్యాప్సికమ్ తరుగు.. – రెండు టేబుల్ స్పూన్లు
టొమాటో సాస్ –...రెండు టేబుల్ స్పూన్లు
కొత్తిమీర తరుగు – ...ఒక టేబుల్ స్పూన్
వెనిగర్... – ఒక టేబుల్ స్పూన్
సోయా సాస్–... ఒక టేబుల్ స్పూన్
ఉప్పు... – తగినంత

**తయారీ విధానం:** చపాతీలను నూడుల్స్ లా సన్నగా కట్? చేయాలి. స్టవ్?పై పాన్? పెట్టి నూనె వేడి చేయాలి. అందులో వెల్లుల్లి, పచ్చిమిర్చి తరుగు వేగించాలి. తర్వాత ఉల్లిగడ్డ. ఉల్లికాడ తరుగు వేసి కలపాలి. ఆపైన క్యారెట్ తురుము, క్యాబేజీ, క్యాప్సికమ్ తరుగు వేయాలి. వేసిన కూరగాయలన్నీ మగ్గాక టొమాటో సాస్, వెనిగర్, సోయా సాస్, ఉప్పు వేసి కలపాలి. తర్వాత చపాతీ నూడుల్స్, కొత్తిమీద తరుగు వేయాలి. రెండు నిమిషాలయ్యాక స్టవ్? ఆపేసి సర్వ్? చేయాలి.

**చపాతి చిప్స్ తయారీకి కావలసినవి**

**చపాతీలు... – మూడు**
**నూనె –... తగినంత**
**చాట్ మసాలా...– అర టేబుల్ స్పూన్?**

**తయారీ విధానం:** ముందురోజు మిగిలిన చపాతీలను వచ్చిన ఆకారంలో బిళ్లలుగా కట్ చేయాలి. వాటిని నూనెలో దీప్ ఫ్రై చేయాలి. తర్వాత వాటిని ఒక వెడల్పాటి ప్లేట్ లో పరిచి చాట్? మసాలా చల్లాలి. ఇలా కరకరలాడే చపాతీ చిప్స్?ను ఏదైనా చట్నీ సాస్? తో నంజుకుంటే అద్భుతంగా ఉంటాయి. లేదంటే చపాతీ ముక్క లకు నూనె రాసి ఒవెన్లోనూ బ్రెడ్? చేసుకోవచ్చు.

**చపాతి లడ్డు తయారీకి కావాల్సినవి**

ముందు రోజు మిగిలిన చపాతీలు ...నాలుగు(పెద్దవి)
బెల్లం తురుము...– అర కప్పు
సోంపు –....ఒక టీస్పూన్
ఇలాచీ పొడి... – అర టీ స్పూన్
నెయ్యి.... – మూడు టేబుల్ స్పూన్స్?
డ్రై ఫ్రూట్స్ ..కిస్? మిస్?, బాదం, జీడిపప్పు తరుగు – ఒక టేబుల్ స్పూన్ (కావాలంటే)

**తయారీ విధానం :** చపాతీలను ముక్కలుగా తుంచి మిక్సీలో గ్రైండ్ చేయాలి. ఆ పొడిని గిన్నెలో వేసి పక్కన పెట్టాలి. తర్వాత స్టవ్? పై పాన్ పెట్టి నెయ్యి వేడి చేయాలి. ఇందులో బెల్లం తురుము వేసి పాకం పట్టాలి. తీగ పాకం కాకముందే ఇలాచి పొడి, వేగించిన డ్రై ఫ్రూట్స్ తరుగు, చపాతీలను పొడి చేసి కలపాలి. చిన్న మంటపై రెండు నిమిషాలు కలుపుతూ ఉండాలి. మిశ్రమం గట్టి పడ్డాక స్టవ్? ఆవేసి చల్లార్చాలి. తర్వాత చేతికి నెయ్యి రాసుకొని గుండ్రంగా ముద్దలు కట్టాలి. ఇలా చేస్తే పిల్లలే కాదు... పెద్దలు కూడా ఇష్టంగా ఉంటారు

**చపాతి కట్‌లెట్ తయారీకి కావాల్సినవి**


చపాతీలు... నాలుగు
ఉడికించి మెదిపిన ఆలుగడ్డ...–రెండు కప్పులు
పచ్చిమిర్చి తరుగు – ...రెండు టీస్పూన్లు
క్యారెట్ తురుము ...– ఒక కప్పు
ఉడికించిన స్వీట్ కార్న్... – అర కప్పు (కావాలంటే)
ఉల్లిగడ్డ తరుగు..ఒక కప్పు
కారం – ...ఒక టీ స్పూన్
ఉప్పు – ...తగినంత
ఆమ్ చూర్ పొడి... – అర టేబుల్ స్పూన్
మిరియాల పొడి....– అర టేబుల్ స్పూన్
నిమ్మరసం.... – ఒక టేబుల్ స్పూన్
ఎండిన బ్రెడ్ పొడి– ...ఒక కప్పు
కార్న్ ఫ్లోర్.... – ఒక టేబుల్ స్పూన్


**తయారీ విధానం:** రాత్రి మిగిలిన చపాతీలను మిక్సీలో గ్రైండ్ చేయాలి. తర్వాత స్టవ్?పై పాన్? పెట్టి నూనె వేడి చేయాలి. అందులో ఉల్లిగడ్డ తరుగు... పచ్చిమిర్చి తరుగు.... క్యారెట్ తురుము చేసి నిమిషంపాటు వేగించాలి. తర్వాత స్వీటీ కార్న్ గింజలు, ఆలుగడ్డ వేసి అర నిమిషం మగ్గించాలి. ఆపైన మిరియాల పొడి, ఆమ్ మార్ పొడి, కారం వేసి కలపాలి తర్వాత పెద్దగిన్నెలో చపాతీల పొడి, ఆలుగడ్డ మిశ్రమం.... నిమ్మరసం.... ఉప్పు... పోపు వేసి కలపాలి. ఆ మిశ్రమాన్ని కొద్దికొద్దిగా చేతుల్లోకి తీసుకుని, కట్ లెట్ ఆకారంలో వత్తాలి. ఇంకోవైపు కార్న్ ఫ్లోర్? లో సరిషడా నీళ్లు పోసి కొంత జారుగా కలపాలి. కట్ లెట్లను పిండిలో ముంచి, ఎండిన బ్రెడ్ పొడిలో దొర్లించి నూనెలో డీప్? ఫ్రై చేయాలి.. వేడివేడిగా ఉన్నప్పుడే వీటిని ఏదైనా చట్నీ లేదా పెరుగుతో సర్వ్? చేసుకోవాలి

# ఏఐతో వైద్య రంగంలో అద్భుతాలు.. వేగంగా వ్యాధి నిర్ధారణ, చికిత్సలు

**క్లిష్టమైన డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు**
**మానవ పరమైన తప్పిదాలకు చెక్**
**వైద్యుల పని సులభతరం**
**దీంతో రోగులకు మెరుగైన వైద్య సూచనలు**
**రోగి ఇంటి నుంచే చికిత్సలకు వెసులుబాటు**
**వేగంగా నూతన ఔషధాల పరిశోధన**







మనిషి తన మేధస్సుతో (ఇంటెలిజెన్స్) నాటి నుంచి నేటి వరకు ఎంతో పురోగతి సాధించగా, ఇప్పుడు కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/ఏఐ) ప్రపంచాన్ని మరింత ఆధునికత వైపు తీసుకెళ్లనుంది. ఎన్నో రంగాల్లో కృత్రిమ మేధ అనివార్యం కాగా, ముఖ్యంగా వైద్యం, ఆరోగ్య సంరక్షణ రంగాన్ని ఇది కొత్త పుంతలు తొక్కించనుంది. రోగుల సంక్షేమం, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స ఇలా మొత్తంగా ఆరోగ్య నిర్వహణను వేగవంతం, సమర్థవంతంగా మార్చడమే కాదు, సులభతరం చేయనుంది. ఆరోగ్య సంరక్షణ, వైద్య సేవల్లో ఏఐ ఏ విధమైన మార్పులు తీసుకురానుందనే విషయాన్ని గమనించినట్టయితే..

**వ్యాధి నిర్ధారణ పరీక్షలు/కచ్చితమైన చికిత్సలు**

ఒక ల్యాబ్ టెక్నీషియన్ ఒక రోజులో కొన్ని నమూనాలనే పరీక్షించగలడు. కానీ, ఏఐ ఆధారిత మెషిన్లు తక్కువ సమయంలోనే వేలాది పరీక్షలు నిర్వహించగలవు. దీనివల్ల ఫలితాల్లోనూ కచ్చితత్వం పెరుగుతుంది. ఇదంతా ప్రోగ్రామింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. ఒక వైద్యుడు ఒక రోగి కోసం మహా అయితే కొన్ని నిమిషాలే కేటాయించగలడు. రోజువారీగా ఉండే రోగుల రద్దీపైనే ఎంత సమయం వెచ్చించడం అన్నది ఆధారపడి ఉంటుంది.

క్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు ఎన్నో పరీక్షలు రాస్తుంటారు. అవి చేయించుకుని రిపోర్టులు తీసుకెళ్లి ఇస్తే వాటిని వివరంగా చూసే తీరిక వారికి ఉండదు. వేగంగా పేజీలు తిప్పేసి మందులు రాసి పంపిస్తుంటారు. దీనివల్ల అన్ని సందర్భాల్లోనూ సమస్యలు వెంటనే నయం అవుతాయన్న గ్యారంటీ ఉండదు. కానీ ఏఐ దీన్ని మరింత సమర్థవంతంగా మార్చగలదు. ఒక రోగికి సంబంధించి ఇమేజ్ లు, రికార్డులు అన్నింటినీ ఏఐ పరిశీలించి ఒక చక్కని నివేదిక ఇవ్వగలదు. ఎక్స్ రే, ఎంఆర్ఐ, స్కాన్, సీటీ స్కాన్ ఇమేజ్ లను మనుషులతో పోలిస్తే ఏఐ మరింత కచ్చితంగా విశ్లేషించగలదు. దీనివల్ల మానవ తప్పిదాలను నివారించొచ్చు. ఇమేజ్ ల ఆధారంగా రోగికి ఉన్న సమస్యపై ఏఐ ఇచ్చిన నివేదికను రేడియాలజిస్టులు, ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సులభంగా అర్థం చేసుకోగలరు. అవసరమైతే వారు కూడా మరోసారి వేగంగా ఇమేజ్ ను పరిశీలించగలరు. సమయం ఆదాకు తోడు కచ్చితత్వం ఇందులో సాధ్యపడుతుంది.

ఇప్పుడు చాట్ జీపీటీ ఏం చేస్తుందో చూస్తున్నారుగా.. ఏది అడిగినా దాదాపు చక్కని సమాచారాన్ని వేగంగా మన ముందు ఉంచుతోంది. ఆ సమాచారం అంతా కూడా నెట్ పేజీల నుంచే తెస్తోంది. అలాగే, వ్యాధి నిర్ధారణలోనూ ఒక రోగికి సంబంధించిన రికార్డులను ఏఐ టెక్నాలజీ అద్భుతంగా విశ్లేషించి, వేగంగా నివేదిక ఇవ్వగలదు. ఈ నివేదిక ఆధారంగా రోగికి ఎలాంటి చికిత్స అవసరమో డాక్టర్ సులభంగా నిర్ణయించి సూచించగలరు. అప్పుడు డాక్టర్లు, రోగుల సమయం కూడా ఆదా అవుతుంది. వైద్యులపై పని భారం తగ్గుతుంది. దాంతో వారు రోగుల సంరక్షణపై మరింత సమయం వెచ్చించగలరు. మెరుగైన వైద్యానికి వీలు పడుతుంది.

రోగికి సరైన ఔషధాలు సూచించడం చికిత్సలో అత్యంత కీలకమైన అంశం అవుతుంది. ఏఐ దీన్ని మరింత మెరుగుపరుస్తుంది. రోగి జన్యువులు, జీవనశైలి విధానం, వ్యాధి నిర్ధారణ పరీక్షల సమాచారం వీటన్నింటినీ ఏఐ విశ్లేషిస్తుంది. దీంతో విడిగా ఒక్కో రోగికి అనుకూలమైన, సమర్థవంతమైన చికిత్స అందించడం సాధ్యపడుతుంది. రోగి డేటా ఆధారంగా భవిష్యత్తులో రాబోయే ఆరోగ్య సమస్యలను కూడా ఏఐ టెక్నాలజీ ముందే గుర్తించగలదు. దీంతో వాటి నివారణపై దృష్టి పెట్టడం వీలవుతుంది.

**ఔషధ పరిశోధన వేగవంతం**

ఒక కొత్త ఔషధాన్ని పరిశోధించి మార్కెట్లోకి తీసుకురావాలంటే కనీసం పదేళ్లు పడుతుంది. ఏఐ దీన్ని మరింత వేగవంతం చేయగలదు. క్లిష్టమైన బయోలాజికల్ డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు. అది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కనుక మనిషికి ఉండే పరిమితులు ఉండవు. తప్పులను దాదాపు నివారించొచ్చు. ప్రభావవంతమైన ఔషధాలను గుర్తించగలదు. వాటి సామర్థ్యాన్ని తేల్చగలదు. దీనివల్ల తక్కువ సమయంలోనే సమర్థవంతమైన నూతన ఔషధాలను తీసుకురావడం వీలు పడుతుంది. దీనివల్ల ఎంతో ఖర్చు ఆదా అవుతుంది. ముఖ్యంగా క్లినికల్ ట్రయల్స్ లో డేటా పరంగా ఏఐ ఎంతో ఉపయోగపడుతుంది. ఔషధ పరీక్షల్లో డేటాకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. అంతేకాదు ఒక ఔషధానికి సంబంధించి వేలు, లక్షలాది పేజీల డేటా ఉంటుంది. దీన్ని కచ్చితత్వంతో విశ్లేషించడం మనుషుల కంటే ఈ టెక్నాలజీయే సమర్థవంతంగా, వేగంగా చేయగలదు.

**టెలీ హెల్త్**

ఏఐ వల్ల మరో సౌలభ్యం ప్రతిదానికీ రోగి వైద్యుడి వరకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. రోగి తాను ఉన్న చోట నుంచే ఈ టెక్నాలజీ సాయంతో వైద్యుడి సలహా, సూచనలు పొందొచ్చు. టెలీ హెల్త్ రూపంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ సేవలను ఏఐ మరింత మెరుగుపరుస్తుంది. వేగవంతం చేస్తుంది. రోగి ఎక్కడున్నా, అతడికి సంబంధించిన తాజా సమాచారం ఏఐ ఆధారిత హెల్త్ గ్యాడ్జెట్ల (పరికరాలు) సాయంతో వైద్యుడికి చేరవేయగలదు. బ్లడ్ షుగర్, బీపీ, ఆక్సిజన్, హృదయ స్పందనలు తదితర ప్యారా మీటర్లు ఎలా ఉన్నదీ వైద్యులకు ఏఐ ఎప్పటికప్పుడు తాజా సమాచారం ఇస్తుంది. దాంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యుడు సూచిస్తాడు. ముఖ్యంగా వైద్య సేవలు అంతగా అందుబాటులో లేని మారుమూల ప్రాంతాలకు ఇది ఎక్కువ ఉపయోగకరం. మెరుగైన వైద్య సేవలను వేగంగా అందించడంలో సాయపడుతుంది. కొన్ని సర్జరీల తర్వాత రోగులు కోలుకోవడాన్ని ఏఐ టెక్నాలజీతో పర్యవేక్షించొచ్చు. గాయపడిన వారు, వైకల్యంతో బాధపడే వారు చికిత్సతో పొందుతున్న ఫలితాలను వైద్యులు రిమోట్ గా విశ్లేషించడం సాధ్యపడుతుంది.

**నిర్వహణ సులభతరం**

వైద్యుల అపాయింట్ మెంట్, పేషెంట్ రికార్డుల నిర్వహణ, బీమా క్లెయిమ్ ల వ్యవహారాలు చూడడాన్ని ఏఐ చేయగలదు. దీనివల్ల విలువైన మానవ వనరులను ఆదా చేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు కూడా తగ్గుతుంది.

**వైద్య విద్య కొత్త పుంతలు**

వైద్య విద్యలో ప్రాక్టికల్స్ కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఏఐ దీన్ని నవీకరించగలదు. మెడికల్ కోర్సులు చేసే అభ్యర్థులకు నేర్చుకోవడాన్ని సులభతరం చేస్తుంది. వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ ఇందుకు సాయపడతాయి.

ఇవి కాకుండా వైద్య రంగంలో సరఫరా వ్యవస్థ ఎంతో కీలకమైనది. కరోనా వచ్చినప్పుడు సప్లయ్ చైన్ లో సమస్యలను చూశాం. కానీ, ఏఐ టెక్నాలజీ విరివిగా అందుబాటులోకి వస్తే సప్లయ్ చైన్ మరింత బలపడుతుంది. ఔషధాలు, ఉపకరణాలు తదితర ఇన్వెంటరీ నిర్వహణ, అసలు డిమాండ్ ఎంత మేర ఉంది, దానికి తగ్గట్టు వేగంగా సరఫరా ఎలా చేయాలి? అనేది ఏఐతో సులభతరం అవుతుంది. దీనివల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుంది. వైద్య రంగంలో వస్తున్న మార్పులు, కొత్త వ్యాధులు ప్రబలడం తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ, విశ్లేషిస్తూ ముందస్తు నివారణ చర్యలను సైతం ఏఐ సూచించగలదు.



సోనారికా భడోరియా యొక్క ఆహ్లాదకరమైన లుక్స్

# ఆ సీన్స్ చేయకపోతే ఆంటీని చేసేస్తారు



సుమారు రెండు దశాబ్ధాల సుదీర్ఘమైన ఇన్నింగ్స్ ని సాగించింది తమన్నా భాటియా. తెలుగు-తమిళం-హిందీ భాషల్లో నటిగా కొనసాగుతోంది. ముంబై టు హైదరాబాద్ తన జర్నీ ఎంతో ఆసక్తికరమైనది. చెన్నై- ముంబై పరిశ్రమల్లోను మిల్కీ వైట్ బ్యూటీ కి బోలెడంత ఫాలోయింగ్ ఉంది. ఇప్పటికీ తెలుగు తమిళ సినీపరిశ్రమలతో తమన్నాకు మంచి అనుబంధం ఉంది. ఇక్కడ అగ్ర హీరోల సరసనా ఆడిపాడుతోంది. నేటితరం నుంచి ఎంతగా పోటీ ఉన్నా కానీ సీనియర్ హీరోలకు తమన్నా యాప్ట్ కావడంతో వరుసగా అవకాశాలు వస్తున్నాయి. ఇప్పటికిప్పుడు మెగాస్టార్ చిరంజీవి.. సూపర్ స్టార్ రజనీకాంత్ ల సరసన నటించిన సినిమాలు రిలీజ్ లకు రెడీ అవుతుండగా ఈ రెండిటిలో నటించిన తమన్నా స్పెషల్ ట్రీట్ గురించి యూత్ లో చర్చ సాగుతోంది. తమన్నా నటించిన జైలర్ - భోళాశంకర్ చిత్రాలకు ప్రచారం స్పీడందుకుంది. తాజాగా మీడియా సమావేశంలో తమన్నా ఘాటైన ఇంటిమేట్ సన్నివేశాల గురించి మాట్లాడింది. హీరోలతో ఘాటైన సన్నివేశాలలో నటించడం గురించి మాట్లాడుతూ కొత్త తరాన్ని లక్ష్యం చేసుకుని అలాంటి సీన్స్ చేస్తామని తెలిపింది. వారిని మెప్పించడానికి అంచనాలకు తగ్గట్టుగా ఇంటిమేట్ సీన్స్ చేయడానికి ఒప్పుకోవాలని తమన్నా అన్నారు. ఒకవేళ తాను అలాంటి సన్నివేశాల్లో నటించడానికి అంగీకరించకపోతే దర్శకనిర్మాతలు తనను యువ హీరోల పక్కన చెల్లెలు లేదా ఆంటీ పాత్రలకు ఎంపిక చేస్తారని కూడా చెప్పింది. ఇటీవల తమన్నా వరుసగా వెబ్ సిరీస్ లకు సంతకాలు చేస్తున్న సంగతి తెలిసిందే. విజయ్ వర్మతో కలిసి ఘాటైన శృంగార సన్నివేశాల్లో నటించిన తమన్నా తదుపరి సినిమాలపైనా ఫోకస్ పెట్టింది. మాస్ ఆడియన్స్ని ఆకర్షిచడానికి మరిన్ని వెబ్ డ్రామాలతో పాటు కమర్షియల్ సినిమాలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నానని తమన్నా తాజా ఇంటర్వ్యూలో తెలిపింది. రజనీ సర్ తో జైలర్ .. చిరుతో భోళా శంకర్ చిత్రాల్లో నటించిన తమన్నా ఈ రెండు సినిమాలు విజయం సాధిస్తాయన్న ధీమాను కనబరుస్తోంది.

## దక్షిణాదిన అత్యుత్తమ వసూళ్లలో నంబర్- 1 నాయిక ఎవరు?

దక్షిణ భారతదేశం లోని నాలుగు చలనచిత్ర పరిశ్రమలు తెలుగు- తమిళం- మలయాళం- కన్నడ బాక్సాఫీస్ లలో రికార్డుల ను తిరగరాసిన విజయవంతమైన స్టార్లు ఉన్నారు. నాటి తరం లో %చీ% రామారావు - రజనీకాంత్ -మోహన్లాల్ సహా నేటితరం లో ప్రభాస్- యష్ వరకు దక్షిణాది నుండి వచ్చిన స్టార్ హీరోలు తమ చిత్రాల తో బాలీవుడ్ బ్లాక్ బస్టర్ లను కూడా సవాలు చేసారు. గత కొన్ని సంవత్సరాలుగా అగ్ర కథానాయకుల సరసన నటించిన పలువురు కథానాయికలు కూడా తమదైన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. జయలలిత -శ్రీదేవి వంటి తారల అడుగుజాడల్లో దక్షిణాది నుండి నేటితరం కథానాయికల్లో 50 కోట్లు పైగా గ్రాస్ వసూలు చేసే చిత్రాల లో నటిస్తున్నారు. దక్షిణాది నుంచి అత్యధిక వసూళ్లు రాబట్టిన మహిళా ప్రధాన చిత్రం ఏదీ అంటే కీర్తి సురేష్ నటించిన మహానటి రికార్డుల్లో ఇంకా ఉత్తమ స్థానం లో నిలిచి ఉంది. నాలుగు దక్షిణాది చిత్ర పరిశ్రమల నుంచి వచ్చిన సిసిమాల్లో అత్యుత్తమ నాయికా ప్రధాన చిత్రంగా 2018 తెలుగు బయోగ్రాఫికల్ డ్రామా మహానటి ఇప్పటికీ రికార్డుల్లో ఉంది. క్లాసిక్ డేస్ నటి సావిత్రి జీవితం ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రం లో కీర్తి సురేష్ ప్రధాన పాత్ర లో నటించింది. ఇది ప్రపంచ వ్యాప్తంగా రూ.83 కోట్లకు పైగా వసూలు చేసి గత బాక్సాఫీస్ రికార్డుల ను బద్దలు కొట్టింది. అప్పటికే అగ్ర నాయికలుగా ఏల్తున్న నయనతార - సమంతా రూత్ ప్రభు- అనుష్క శెట్టి సాధించిన రికార్డులన్నిటినీ మహానటి బ్రేక్ చేసింది. అత్యధిక వసూళ్లు చేసిన నాయికా ప్రధాన చిత్రంతో దక్షిణాది చలనచిత్ర పరిశ్రమలో కీర్తి పేరు మార్మోగింది.అనుష్క శెట్టి 2009 చిత్రం అరుంధతి 70 కోట్ల రూపాయల ను వసూలు చేసి రికార్డును నెలకొల్పింది. అనుష్క నటించిన మరో సినిమా రుద్రమదేవి కూడా అదే స్థాయి లో వసూళ్లు చేసింది. ఈ జాబితా లో భాగమతి కూడా మరో బ్లాక్ బస్టర్. ఇది ప్రపంచవ్యాప్తంగా రూ. 67 కోట్లు వసూలు చేసింది. అయితే ఈ జాబితా లో నయనతార కాస్త వెనుకబడింది. 2018లో వచ్చిన కామెడీ థ్రిల్లర్ 'కొలమావు కోకిల' నయన్ కి అత్యధిక వసూళ్లు చేసిన చిత్రం. ఇది రూ.63 కోట్లకు పైగా వసూలు చేసింది.

కీర్తి అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాలు మహానటి కేవలం కమర్షియల్ గా మాత్రమే కాకుండా విమర్శకుల ప్రశంసలను దక్కించుకుంది. ఈ చిత్రం కీర్తికి ఉత్తమ నటిగా జాతీయ చలనచిత్ర అవార్డు ను సంపాదించిపెట్టింది.



# మతులు చెడగొడుతున్న సుహానాఖాన్



షారూఖ్ ఖాన్ వారసురాలు సుహానా ఖాన్ కథానాయికగా వెండితెర వెలుగులకు సిద్ధమైన సంగతి తెలిసిందే. ఖాన్ వారసుడు ఆర్యన్ కి నటనపై అంతగా ఆసక్తి లేకపోయినా తండ్రి లెగసీని ముందుకు నడిపించే గట్స్ తనకు ఉన్నాయని సుహానా నిరూపించేందుకు సిద్ధంగా ఉంది. త్వరలోనే ది ఆర్చీస్ చిత్రంతో ఈ భామ వెండితెరకు పరిచయమవుతోంది. అదే క్రమంలో సుహానాలోని స్టార్ వైబ్స్ ఇంటర్నెట్ ని ఊపేస్తున్నాయి. నిరంతరం రకరకాల వెకేషన్స్ నుంచి సుహానా హాటెస్ట్ ఫోటోషూట్లను షేర్ చేస్తుండగా అవి అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి.

తాజాగా సుహానా ఖాన్ చిక్ బీచ్ వెకేషన్ ఫోటోలను షేర్ చేయగా అవి వైరల్ అయ్యాయి. గోవా బీచ్ లో సూర్యాస్తమయాలు, రుచికరమైన ఆహారాన్ని తన గర్లీ బ్యాచ్తో ఆస్వాధిస్తున్న త్రోబాక్ వేకే ఫోటోలను సుహానా షేర్ చేసింది. ఇందులో సుహానా హాటెస్ట్ ట్యాంక్ టాప్ - జీన్స్లో వేడెక్కించే లుక్ తో ప్రత్యక్షమైంది. దీనిపై %దీఖీఖీ% అనన్య పాండే వెంటనే స్పందించింది. త్రోబ్యాక్ ఫోటోలే అయినా ఇవి ఫ్రెష్ గా రిలీజ్ కావడంతో యూత్ లో చర్చకు తావిస్తున్నాయి.

సుహానా ఖాన్ తన గోవా ట్రిప్ నుండి ఇప్పటివరకూ చూడని ఫోటోలతో తన అభిమానులకు అనుచరులకు చికిత్స చేస్తోంది. సోషల్ మీడియాల్లో అద్భుతమైన లుక్లతో అప్పుడప్పుడు అభిమానులను ట్రీట్ ఇస్తున్న సుహానా ఈ కొత్త లుక్ తో మరోసారి చర్చల్లోకొచ్చింది. హానా గోవా వెకేషన్ ఫోటోలు చూశాక... పిక్చర్ పర్ఫెక్ట్ లుక్ తో సుహానా కవ్వించిందంటూ అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ ఫోటోపై అనన్య పాండే, మహీప్ కపూర్, నవ్య నవేలి నందా కూడా స్పందించారు. ఆమె కజిన్, అలియా చిబ్బా తన పోస్ట్కి రెండు హార్ట్ ఎమోజీలను జోడించారు.సుహానా నటించిన తొలి చిత్రం 'ది ఆర్చీస్' విడుదలకు సిద్ధమవుతోంది. జోయా అక్తర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా నెట్ఫ్లిక్స్ లో విడుదల కానుంది. ఈ చిత్రంతోనే అమితాబ్ బచ్చన్ మనవడు అగస్త్య నందా .. దివంగత శ్రీదేవి చిన్న కుమార్తె ఖుషీ కపూర్ ఆరంగేట్రం చేస్తున్నారు. తాజాగా మోషన్ పోస్టర్ ని లాంచ్ చేయగా అంతర్జాలంలో వైరల్ గా మారింది. జోయా అక్తర్ స్వయంగా 'ది ఆర్చీస్' నుండి నటీనటులు సుహానా ఖాన్, అగస్త్య నందా, ఖుషీ కపూర్ ల మోషన్ పోస్టర్లను ఆవిష్కరించారు.సుహానా పాత్ర వెరోనికా లాడ్జని పరిచయం చేసింది. జోయా ఈ పోస్ట్కి అద్భుతమైన క్యాప్షన్ ఇచ్చింది. "అత్యంత క్లాస్సి గాళ్ .. ఈ ప్రపంచం వెరోనికా లాడ్జని బాగా చూసుకుంటుం ది"అని వ్యాఖ్యను జోడించింది